


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

శనివారం 10 జనవరి 2026

పేజీలు - 08


## ఏసీబీ వలలో చిక్కిన

# రెవెన్యూ చిన్న చేప



రూ. 15000 వేలు లంచంతీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ వీఆర్వో శ్రీనివాసులు

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఏసీబీ వలలో కోనరాజుపల్లె విఆర్‌ఓ శ్రీనివాసులు పడ్డారు. 15 వేల రూపాయలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ పన్నిన వలలో ఒంటిమిట్ట మండలం కోనరాజుపల్లె విఆర్‌ఓ శ్రీనివాసులు 15 వేల రూపాయలు లంచం తీసుకుంటూ శుక్రవారం మధ్యాహ్నం పట్టుబడ్డాడు. కడప అవినీతి నిరోధక శాఖ డిఎస్పి సీతారామారావ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.** కోనరాజు పల్లి కి చెందిన రాజారెడ్డి అతని సోదరుడు రమణారెడ్డిలో వ్యవసాయ పంపు సెట్టు సంబంధించి బోరు వేయడానికి వాల్టా చట్టం ప్రకారం తమ పొలం భూమిలోని సర్వేనెంబర్ 195, 201 కుఎన్ ఓ సి కోసం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. కాగా ఎన్ఓసి సర్టిఫికెట్ రిపోర్టు తయారుచేసి తనకు పంపాలని వీఆర్వో నుతాహసిల్దార్ ఆదేశించారు. అయితే ఎన్ఓసి సర్టిఫికెట్ కావాలంటే తనకు ఇద్దరు రైతులు ఒక్కొక్కరు 9 వేల రూపాయల చొప్పున 18 వేల రూపాయలు చలానా 4 పేల రూపాయలు ఓ లంచం ఇవ్వాలని వీఆర్వోడిమాండ్ చేశాడు .లంచం ఇవ్వడం ఇష్టం లేని రాజారెడ్డి అనే రైతు కడప ఏసీబీ కార్యాలయంలో సంప్రదించాడు. ఏసీబీ సూచన మేరకు 16,000 లంచం 4000 రూపాయలు చలానా ఇస్తారని రైతు విఆర్‌ఓ తో ఒప్పందం చేసుకున్నాడు. ఇందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఏసీబీ వారు ఇచ్చిన 15 వేల



రూపాయలు తాహసిల్దార్ కార్యాలయం వెనుకవైపున రాజా రెడ్డి అనే రైతు నుండి విఆర్‌ఓ శ్రీనివాసులు 15 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు ఈ మేరకు నగదు విఆర్‌ఓ ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి కర్నూల్ ఏసీబీ కోర్టులో హాజరు పడుతున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ కేసులో ఇంకా ఇతర అధికారుల ప్రమేయం ఉందా అనే విషయం దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు..ప్రభుత్వ అధికారులు ప్రజల పనిచేయడం విధి అని దాన్ని అధికారులు లంచం డిమాండ్ చేస్తే అవినీతి నిరోధక శాఖను సంప్రదించాలని ఆయన కోరారు.కడప అన్నమయ్య జిల్లాలో ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే 9440446191 తన ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని డిఎస్పి ప్రజలను కోరారు.

## ప్రజా దర్బార్‌లతో

# సమస్యలకు చెక్

**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్**

**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట,మేజర్‌న్యూస్ : ప్రజాదర్బార్‌తో సమస్యలకు చెక్ పెట్టొచ్చు అని, ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నుందు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను చమర్తి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మిగతా 2పేజీలో

## రైతు భూ హక్కుల భద్రత కూటమి ప్రభుత్వానిదే బాధ్యత

# ఎమ్మెల్యే నల్లారి

గుర్రంకొండ, మేజర్‌న్యూస్



5లో

## అమరావతి పై విషప్రచారం

# మొదలెట్టిన జగన్

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షలు మల్లెల లింగారెడ్డి**



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నవ్యాంధ్ర రాజధాని అమరావతిపై విష ప్రచారం మొదలుపెట్టారని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షలు మల్లెల లింగారెడ్డి విమర్శించారు. శుక్రవారం ఆయన స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో రాయలసీమ డ్రిప్ ఇరిగేషన్ విషయంలో టిడిపి పై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విషప్రచారం చేసిన వైసీపీ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆ విషయంలో ప్రజలు నిజానిజాలు గమనించిన తరుణంలో అబాసుపాలైన తరుణంలో ప్రస్తుతం అమరావతి పై దుష్ప్రచారం చేయడానికి పూనుకున్నారని దుయ్యబట్టారు. అమరావతి ని కృష్ణా నది పరివాహక ప్రాంతంగా పెర్కొంటున్న జగన్‌కు అసలు నదీ పరివాహక ప్రాంతం ఎంత దూరం వుంటుందో అవగాహన లేదని తెలిపారు. నదికి కేవలం 100 మీటర్ల దూరంలో వుండే ప్రాంతాన్ని నది పరివాహక ప్రాంతం అంటారని, అమరావతి కృష్ణా నది నుండి దాదాపు 6 కిలోమీటర్ల దూరం వుందని స్పష్టం చేశారు. తాడేపల్లి, ఉండవల్లి ఇన్ని సంవత్సరాలలో ఒక్కసారైనా ముంపుకు గురయ్యాయా అని ప్రశ్నించారు. గతం 2014-19 మధ్య టిడిపి అమరావతి ని రాజధానిగా ప్రకటిస్తే అంగీ కరించిన జగన్, తర్వాత ఆయన పాలనలో మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడి నవ్యాంధ్ర ప్రదేశ్‌ను రాజధాని రహిత రాష్ట్రం గా చేశారని, ప్రస్తుతం కూటమి పాలనలో ..మిగతా 4పేజీలో

## రాజకీయ ఉత్కంఠకు

# తెర పడినట్లేనా..!

**నాటకీయ పరిణామాల మధ్య సుంకలమ్మ సాక్షగా ప్రమాణం చేసిన మున్సిపల్ చైర్మన్**

**సుంకలమ్మ గుడిలో పూజలు చేసిన టీడీపీ నాయకులు**

**పులివెందుల, మేజర్‌న్యూస్:** గత కొద్దిరోజులుగా పులివెందులలో నెలకొన్న రాజకీయ మాటల యుద్ధానికి తెర పడినట్లేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. టీడీపీ మరియు వైసీపీ నాయకులు పరస్పర మాటల దాడులు చేసుకుంటూ, వ్యక్తిగత విమర్శలు చేసుకుంటూ పోటాపోటీ పడుతూ వచ్చారు. ప్రతిరోజూ ప్రెస్ మీట్లు పెడుతూ, తొడలు కొడుతూ, మీసాలు తిప్పుకుంటూ బహిరంగ సవాళ్లకు దిగారు. ఆలయంలో ప్రమాణం చేద్దామా అంటే చేద్దామా అంటూ పరస్పరం మాటల తూటాలు పేల్చారు. దీంతో పట్టణ ప్రజల్లో అనుక్షణం ఎపుడు ఏమౌతుందో అనే భయం నెలకొంది. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ సాగిన ఈ మాటల దాడి చివరికి అమ్మవారి సన్నిధిలో ప్రమాణంతో అయిన ముగిసిందా లేదా అని ప్రజలు ఆలోచిస్తున్నారు. ముందుగా చెప్పినట్లు టీడీపీ నాయకులు శుక్రవారం ఉదయం స్థానిక బ్రాహ్మణపల్లి రోడ్‌లోని సుంకలమ్మ దేవస్థానానికి వచ్చి, పూజలు చేసి వెళ్లారు. అనంతరం కాసేపటికి వైసీపీ నాయకులు వచ్చి, పూజలు చేసి అమ్మవారి ఎదుట ..మిగతా 2పేజీలో



## పత్రికా రంగంలో సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక సూర్య

**2026 క్యాలెండర్లు ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి**



**మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్:** పత్రికా రంగంలో నేటి దిన పత్రిక సూర్య సరికొత్త ఒరవడిని సృష్టిస్తోందని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రశంసించారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన మదనపల్లి ఎస్పీ కార్యాలయం వద్ద నేటి దినప త్రిక సూర్య - 2026 క్యాలెండర్లను డీఎస్పీ మహేంద్రతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో పత్రికా రంగం,పాత్రికేయులు క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారన్నా రు. అందుకే జర్నలిజాన్ని ఫోర్త్ ఎస్టేట్‌గా పిలుస్తున్నామ న్నారు. అదేవిధంగా నేటి దినపత్రిక సూర్య యదార్థ సంఘ టనలను,విశ్లేషణాత్మకమైన కథనాలు ప్రచురిస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుందని కొనియాడారు. నూతన సంవ త్సరం 2026లో సూర్య దినపత్రిక మరింత అభివృద్ధి పథం లో పయనించాలని ఆకాంక్షంచారు. అదేవిధంగా సబ్ కలె క్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి సైతం క్యా లెండర్లను ఆవిష్కరించారు.



గత 19 సంవత్సరాలుగా పత్రిక రంగంలో విశేష సేవలు అందిస్తున్న నేటి దిన పత్రిక సూర్య యాజమాన్యం మరియు పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో సమాజ శ్రేయస్సుకు దోహదపడే కథనాలను ప్రచురించి ప్రజలు,అధికారులు,ప్రభుత్వానికి వారధిలా పనిచేసి అందరి అభిమానాన్ని చూరగొనాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో సీఐ,ఎస్.ఐలు నేటి దినపత్రిక సూర్య మదనపల్లె ఇంచార్జి కే. ఈశ్వర్ రెడ్డి,తంబళ్లపల్లి ఇంచార్జ్ పి. గౌరీ శంకర్, మదనపల్లె టౌన్ రిపోర్టర్ సి. శ్రీనివాసులు,పెద్దతిప్పసముద్రం రిపోర్టర్ మహమ్మద్ రఫీ, తంబళ్లపల్లి రిపోర్టర్ రాజనాల శ్రీనివాసులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వై. వి.యు.. బీ.ఈడీ, ఎం.ఈడీ సెమిస్టర్ ఫలితాలు విడుదల



వై.వి.యూ. పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బి.ఈడి, ఎం. ఈడి కళాశాలల విద్యార్థుల మూడో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను శుక్రవారం విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ బెల్లంకొండ రాజశేఖర్ తన చాంబర్లో వారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పుత్తా పద్మ, విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.వి కృష్ణారావుతో కలసివిడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ మాసంలో జరిగిన ఈ పరీక్షలు జరిగాయన్నారు. విద్యార్థులు ఫలితాల కోసం వై.వి.యు వెబ్సైట్ https://www.yvuexams. in/ results. aspxను సంప్రదించాలని సూచించారు. అక్టోబరు మాసంలో జరిగిన ఈ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియలో చురుగ్గా వ్యవహరించిన సీ.ఈ కార్యాలయ పరీక్షల సిబ్బందిని ప్రశంసించారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం తరుపున పరామర్శ

**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం ఇస్లాంపురం వీధిలో నివాసమున్న విశ్వబ్రాహ్మణ సంఘ సభ్య కుటుంబంలో గుండె పోటుతో కొత్తపల్లి చిన్నయ్య ఆచారి సతీమణి నారాయణమ్మ మరణించిన విషయాన్ని తెలుసుకున్న సంఘ అధ్యక్షులు పైడిపాలెం నాగభూషణాచారి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. దుఃఖంలో ఉన్న కుటుంబసభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాధించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షుడు వడ్ల మద్దులేటి ఆచారి, కార్యదర్శి బండి కట్టు మహేష్ ఆచారి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లతో సమస్యలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)



ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను,ఆయా శాఖల అధికారులు పరిశీలించి వాటిని తక్షణమే పరిష్కరించాలని తెలియజేశారు. లేనిపక్షంలో ఆ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సంప్రదాయానికి ప్రతీకలు

**కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి**




**వేంపల్లె , మేజర్‌న్యూస్:** పండుగలు సంప్రదాయానికి ప్రతీకలని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.ఎస్.రమణారెడ్డి అన్నారు. శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సివిల్ సర్జన్ వి. సుభాషిని ప్రత్యేక అతిథిగా హాజరై మాట్లాడారు. తాను ఈ పాఠశాలలోనే చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లానని, మీరు కూడా బాగా చదువుకుని అనుకున్న లక్ష్యన్ని చేరుకోవాలని ఉద్బోధించారు. 200 మంది విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొని అందంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ప్రతి తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సతీమణి బిఎస్ విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంతోషాల నడుమ సంక్రాంతి సంబరాలు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** స్థానిక కే.ఎల్.ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కరెస్పాండెంట్ రాజేశ్వరి రంగవల్లుల పోటీలను ప్రారంభించి లాంఛనంగా ఆరంభించారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో పొంగలి వండి విద్యార్థినులు, సిబ్బందికి పంచిపెట్టారు. భోగి మంటలు వేసి వాటి చుట్టూ కోలాటం వేస్తూ విద్యార్థినులు సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సంక్రాంతి పండుగ ప్రాశస్త్యాన్ని వివరించి, ప్రతి ఇంటా సంక్రాంతి శోభ వెల్లివిరియాలని ఆకాంక్షంచారు. కొందరు హరిదాసుల సంప్రదాయంపై వివరణ ఇచ్చారు. విద్యార్థినులు రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణతో కళాశాల ప్రాంగణాన్ని శోభాయమానం చేయగా, కొందరు బోధకులు కూడా సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని విశేషంగా అలరించాయి. ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమం ముగింపులో అందరూ ఒకరికి ఒకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల విభాగాధిపతులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## రాజకీయ ఉత్కంఠకు తెర పడినట్లేనా..!

(మొదటి పేజీ తరువాయి)



ప్రమాణం చేశారు. "అమ్మవారి సాక్షగా నన్ను ఎవరు కొట్టలేదు, ఇబ్బంది పెట్టలేదు, నా బంధువులు ఎవరూ ధరణి రమణ ఇంటికి వెళ్ళి ' దేహీ' అంటూ ప్రాధేయ పడలేదు. నాపై టీడీపీ నాయకులు చేసినవన్నీ వాస్తవాలు అని ఇదే సుంకలమ్మ సాక్షగా ప్రమాణం చేయాలి" అని సత్య ప్రమాణం చేశారు. ఈ సత్య ప్రమాణం సంగతి తెలుసుకున్న పోలీస్ యంత్రాంగం ఉదయం నుంచే ఆలయం దగ్గర పహరా కాశారు. ఇరువర్గాల నాయకులు ఎదురుపడితే ఏమైనా జరగొచ్చు అనే ముందు చూపుతో దేవస్థానం వద్దే పడిగాపులు కాశారు. ప్రమాణం అయిన వెంటనే ఎవరి దారిన వారు వెళ్ళి పోయే సరికి అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకనైనా వ్యక్తిగత విమర్శలు కాకుండా ప్రజల సమస్యల గురించి ఆలోచించి, అభివృద్ధి విషయంలో పోటీ పడితే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు. అంతకు ముందు పులివెందుల అర్బన్ సీఐ సీతారామిరెడ్డి మాట్లాడుతూ, పట్టణంలోని ప్రతి ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు అమర్చాలని పిలుపునిచ్చారు. దేవాలయాల్లో ఈ మధ్య కాలంలో జరుగుతున్న దోపిడీల నుంచి రక్షణ కోసం ముందు జాగ్రత్తలు అవసరమని అన్నారు. అర్బన్ సీఐ తో పాటు ట్రాఫిక్ సిఐ హాజీవల్లి,పోలీసు వారు ఆలయ ప్రాంగణంలో పహరా కాశారు.



## చింతకొమ్మదిన్నె మండలం అప్పరాజుపల్లి గ్రామంలో రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీ



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: చింతకొమ్మదిన్నె మండలం అప్పరాజుపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గ్రామ సచివాలయం పరిధిలో అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, భూముల రికార్డులను పారదర్శకంగా రూపొందించడంతో పాటు రైతులకు భూ హక్కుల భద్రత కల్పించడమే ఈ పాస్ పుస్తకాల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. రాజముద్రతో జారీ చేసిన పాస్ పుస్తకాలు చట్టపరమైన ప్రామాణికత కలిగి ఉండడంతో, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందడంలో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు

**ఒరిజినల్ డాక్యుమెంట్ పోయింది**

**నా క్లయింట్ రాజోలి లక్ష్మదేవి భర్త రాజోలి వీర రాఘవరెడ్డి డోర్ నెం : 1/53 : 27.10.2025 ఉదయం 10 గంటలకు బైక్ పై పెద్దపుత్త గ్రామం నుంచి వల్లూరు కి వెళ్తుండగా దారి మధ్యలో ప్లాస్టిక్ కవర్లో నెం :3594/2025 కలిగిన ఒరిజినల్ డాక్యుమెంట్ పడిపోయింది. ఇది కమలాపురం సబ్ రిజిస్టర్ కి సంబంధించిన 4115/2025 కు లింకు డాక్యుమెంట్. ఎవరికైనా దొరికితే ఈ నెంబర్ కు తెలపగలరు.**

**సుదర్శన్, న్యాయవాది, ప్రొద్దుటూరు**

**సెల్ : 9949724810**

## సంబరాల సంక్రాంతి మెటీరియల్ పంపిణీ



**పుల్లంపేట,మేజర్ న్యూస్;** పుల్లంపేట మండలం ,దలవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాల లో నేడు విద్యార్థులకు సంబరాల సంక్రాంతి అనే మెటీరియల్ పంపిణీ చేశారు. సంక్రాంతి సెలవులలో పిల్లలు సరదాగా గడపడం కోసం ముగ్గులు,బొమ్మలకు రంగులు వేయడం,పొడుపు కథలు, పజిల్స్,వివిధ గణిత ట్రిక్స్, తెలుగు కథలు,పద్యాలు, ప్రాజెక్ట్స్,వివిధ సృజనాత్మక కృత్యాలతో కూడిన..మెటీరియల్ అందించారు. ఉపాధ్యాయుడు రమణ మాట్లాడుతూ సెలవులలో విద్యార్థులకు ఆటలతో పాటు..ఇలాంటి వినూత్న కృత్యాలు చేయడం వల్ల వారి ఆలోచన సామర్థ్యము పెరుగుతుందని,సరదాగా ఉంటుందని అన్నారు. మెటీరియల్ లో వారికి నచ్చిన వివిధ అంశాలు ఉండటంతో విద్యార్థులు మిక్కిలి సంతోషించారు.

## నాగిరెడ్డిపల్లి పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో పనిచేసే పంచాయతీ కార్మికులందరికీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ డిప్యూటీ ఎంపీడీవోఇన్చార్జి మాల్యాద్రి చేతులమీదుగా శుక్రవారం దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. శుక్రవారం నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో 27 మంది కార్మికులకు సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని దుస్తులు సోపులు కొబ్బరి నూనె డబ్బాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేస్త్రి శివ సిబ్బంది పాల్గొన్నారు.

## సాంస్కృతి సాంప్రదాయాలను చాటే పండుగలు

### అంబరాన్ని తాకిన ముందస్తు సంక్రాంతి సంబరాలు



**రాజంపేట మేజర్న్యూస్:** పండుగలు సాంస్కృతి సాంప్రదాయాలను చాటి చెబుతాయని ప్రధానోపాధ్యాయురాలు కే. భారతి అన్నారు.రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పీఎం శ్రీ ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లో భాగంగా సంక్రాంతి సంబరాలు శుక్రవారం వేడుకగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చక్కటి విద్యతోపాటు, పండుగల ఆవశ్యకతను వివరించే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరంగా ఉందన్నారు.నిర్వాహకులు మొలక ఓబులేసు ఆధ్వర్యంలో జరిగిన ఈ సంబరాలల్లో ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి వచ్చారు.సాంప్రదాయ వంటకాలు, రంగ వల్లులు,భోగి,గాలిపటాలు ఎగుర వేయడం,ఆటపాటలు,క్యాట్ వాక్,సోది, గొబ్బెమ్మ పాటలతో అలరించారు. ఉపాధ్యా యులు పుత్త జనార్ధన్, బి.శేషగిరి,అనిల్ కుమార్,యన్.రాజయ్య,పారా శ్రీరాములు, ఎస్వీ రామరాజు,శివప్రసాద్ గౌడ్,చెన్న కేశవులు,విజయ బాస్కర్,ప్రభాకర్ రావు, పి.అమరావతి, మధురవాణి, సువర్ణ సుందరి,ప్రణవి, దార్ల శ్రీనివాసులు ఆచారి, ప్రశాంత్,సాయినాథ్ లు పాల్గొన్నారు

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ అండ్ సోషల్ జస్టిస్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** సౌత్ ఇండియా ఆఫీస్ రైల్వే కోడూరు తిరుపతి జిల్లా ఈ దినం నేషనల్ చైర్మన్ గాజులపల్లి శ్రీనివాసరావు ఆదేశానుసారం సౌత్ ఇండియా అధ్యక్షులు షేక్ జుబేర్ చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందుకున్న అమరం శ్రీకాంత్. శ్రీకాంత్ మీడియా ముందు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్ష పదవిని అప్పగించిన చైర్మన్ గాజులపల్లి శ్రీనివాసరావు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద పదవిని అప్పగించినందున పూర్తి బాధ్యత యుతంగా వ్యవహరించుకుంటాన ని అన్యాయాన్ని అరాచకాన్ని సహించబోమని వాటిని ఎండగడతానని ప్రతి అన్యాయాన్ని అరాచకాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు న్యాయం చేకూర్చే అంతవరకు కృషి చేస్తానని అన్నారు. నియామక పత్రం అందజేసిన సౌత్ ఇండియా అధ్యక్షులు షేక్ జుబేర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా ఇన్చార్జి బైసాని కిరణ్ కుమార్ మరియు నియోజకవర్గ ఇన్చార్జి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి కాకి సౌందర్య ,తిరుపతి జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీను,జిల్లా చీఫ్ జనరల్ సెక్రెటరీ జమాల్ బాషా ,జిల్లా సెక్రెటరీ శివ, జిల్లా కన్వీనర్ రామయ్య,మండల అధ్యక్షులు మోహన్ కృష్ణ,మహిళా మండల అధ్యక్షరాలు యద్దల బాలచంగమ్మ మరియు సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# కళాశాల ఆస్తుల అప్పగింతతో బి.టి.కళాశాల పరిస్థితి ఏమిటి

### - యూనివర్సిటీగా మారుస్తామన్న హామీ ఏమైంది..? - బీవైఎస్ అధ్యక్షులు పునీత్ కుమార్ సూటిప్రశ్న



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కళాశాల ఆస్తుల అప్పగింతతో బీ.టీ కళాశాల పరిస్థితి ఏమిటని,యూనివర్సిటీగా మారుస్తామన్న హామీ ఏమైందని బహుజన యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పునీత్ కుమార్ సూటిగా ప్రశ్నించారు.శుక్రవారం బహుజన యువసేన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పునీత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు బి.టి.కళాశాల ట్రస్ట్ సభ్యుల తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.గత ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా బి.టి.కళాశాలను యూనివర్సిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారన్నారు.కానీ నేడు ఆ ఊసేఎత్తడం లేదని,యూనివర్సిటీగా అభివృద్ధి చేయాలంటే కొత్త కోర్సులు ప్రవేశపెట్టడం,నిపుణులైన బోధనా సిబ్బందిని నియమించడం మరియు ఉన్న మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి కానీ,అందుకు భిన్నంగా జిల్లా కేంద్రం పేరుతో కళాశాల భవనాలను,ఆస్తులను ప్రభుత్వ కార్యాలయాలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు.ఎలాంటి ముందస్తు ప్రకటనలు లేదా పత్రికా ప్రకటనలు లేకుండా కళాశాల భవనాలను ప్రభుత్వానికి అప్పగించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని పునీత్ కుమార్ విమర్శించారు.ప్రైవేట్ కళాశాలలతో ట్రస్ట్ సభ్యులు కుమ్మక్కై,ఈ చారిత్రాత్మక కళాశాలను మూసివేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన మండిపడ్డారు,జిల్లా కేంద్రమైన మదనపల్లిలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా లేకపోవడం దురదృష్టకరమన్నా.ఉన్న ఏకైక చారిత్రాత్మక ఎయిడెడ్ కళాశాల (బి.టి.కళాశాల)ను కూడా ఇలా నిర్వీర్యం చేయడం వల్ల పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీ ప్రకారం కళాశాలను వెంటనే యూనివర్సిటీగా మార్చే ప్రక్రియను ప్రారంభించాలని పునీత్ కుమార్ డిమాండ్ చేశారు.లేని పక్షంలో విద్యార్థులు మరియు ప్రజా సంఘాలతో కలిసి పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీవైఎస్ నాయకులు జిలానీ బాషా,ఆది,శశి కుమార్,సాయికుమార్,వినయ్,కర్ణ,జగదీష్,రాజు,నాగరాజ,శివారెడ్డి,బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో అఖిల భారత కళాకారుల ప్రతిభా పరీక్ష

### - ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ,విద్యార్థులు



**కురబలకోట,మేజర్ న్యూస్ :** బీఎంసీ శిల్పో శిక్ష గబేషణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిల భారత కళాకారుల ప్రతిభా పరీక్ష – 2026 మదనపల్లె సమీపంలోని విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించగా,ఇందులో 100 మందికిపైగా విద్యార్థుల ఉత్సాహభరితమైన భాగస్వామ్యంతో విజయవంతంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రోజిలిన్ ప్రియ,వైస్ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్,అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఎ.కాసయ్య,పాఠశాల సమన్వయకర్తలు,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది మద్దతుతో ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఆర్ట్ డిపార్ట్మెంట్ హెచ్ఓడీ బినోద్ మల్లిక్ మరియు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ కకాలి మల్లిక్,బీఎంసీ శిల్పో శిక్ష గబేషణ పరిషత్ సంస్థాగత సహకారంతో నిర్వహించారు.విద్యార్థులకు అంశాలను ఎంచుకోవడానికి వివిధ థీమ్‌లు ఇవ్వబడ్డాయి.ఈ జాతీయ స్థాయి పోటీ ఫలితాలు ఫిబ్రవరి నెలలో ప్రకటించబడతాయి.చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మొత్తం ఆర్ట్ బృందాన్ని అభినందించి,ఈ పరీక్ష విద్యార్థులకు వారి కళాత్మక ప్రతిభను ప్రదర్శించడానికి జాతీయ స్థాయి వేదికను అందించిందన్నారు.కళారంగం లో ప్రోత్సాహం వారి సంపూర్ణ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల ముందస్తు సంక్రాంతి సంబరాలు



**పీలేరు మేజర్న్యూస్ :** స్థానిక పీలేరు పట్టణంలో సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దపీట వేసే వి.ఎస్.ఎన్ విద్యా సంస్థలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటేలా ఎంతో ఘనంగా నిర్వహించారు.

మొదటగా వి.ఎస్.ఎన్ విద్యాసంస్థల అధినేత్రి వి.మాధవి విద్యార్థిని, విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి భోగి,సంక్రాంతి మరియు కనుమ పండుగల ఆవశ్యకత, గొప్పతనాన్ని గురించి వివరించారు.

తదుపరి విద్యార్థిని, విద్యార్థులకు మన సంస్కృతిని ప్రతిబింబించేలా ఆటలు పోటీలు నిర్వహించారు. విద్యార్థినులకు రంగోళి, ఖోఖో పోటీలు మరియు విద్యార్థులకు గాలి పతంగులు, కబడ్డి, క్రికెట్ వంటి ఆటల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా, పాల్గొన్నారు. చివరగా వి.ఎస్.ఎన్ ఒలంపియాడ్ ప్రిన్సిపాల్ సురేష్ పండుగలను విద్యార్థులకు భోగి, సంక్రాంతి మరియు కనుమ కుటుంబ సభ్యులు మరియు బంధు, మిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలి అని కుటుంబ విలువలు గురించి తెలిపి వారిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాములు అందురు విద్యార్థులలో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపి కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు.

# మంచానికి పరిమితమైన మహేష్

### నిత్యవసర సరుకులు అందించిన ఎంపిటిసి కల్వకురి రమణ



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని ఎస్టీ కాలనీకి చెందిన పొదిలి మహేష్ అనే వ్యక్తి యాక్సిడెంట్ జరిగి మంచానికి పరిమితమై కుటుంబం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని ఆయన భార్య కవిత నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి దృష్టికి తీసుకెట్టడం జరిగినది. ఆ విషయాన్ని రితేష్ రెడ్డి రంగసంద్రం పంచాయతీ ఎంపీటీసీ మరియు పోరుమామిళ్ల మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కలవకూరి రమణనాయుడుకి సమస్యను తెలపగా ఆయన ఆదేశాల ప్రకారం శుక్రవారం పొదిలి మహేష్ కుటుంబాన్ని సందర్శించి వారికి నిత్యవసర సరుకులు అందించడం జరిగినది. మహేష్ కుటుంబం వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాయబ్ కరీముల్లా, కేశవ, అన్వర్ భాష,బండి ఓబులేసు, శివకుమార్, గణేష్,నాగేంద్ర, నారాయణ, చెప్పలి సుధాకర్, నాగరాజు,పొదిలి సురేష్, కిరణ్, అరుణ్, శ్రీను, కొండయ్య, అజయ్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# అమరావతి పై విషప్రచారం మొదలెట్టిన జగన్

(మొదటి పేజీ తరువాయి)

శరవేగంగా రాజధాని పనులు జరుగు తున్న నేపథ్యంలో విషం చిమ్మడం దారుణమన్నారు. రాయలసీమ డ్రిప్ ఇరిగే షన్ కూడా చంద్రబాబు ప్రారంభించిన ముచ్చుమర్రి వద్ద పనులు చేసి వుంటే పూర్తయ్యేదని కానీ జగన్ అనాలోచనగా స్థలం మార్చడం వలనే ఆ ప్రాజెక్టు అటకెక్కిందన్నారు. రాయలసీమ ప్రజల పై జగన్ కు అంత ప్రేమ వుంటే హరిత ట్రిబ్యునల్ నుండి అనుమతి ఎందుకు పొందలేదని ప్రశ్నించారు. మద్రాసు ఐఐటి వారు అమరావతి ని రాజధానికి అనువైన ప్రాంతంగా తేల్చినా కూడా జగన్ విషం చిమ్మడం దారుణమన్నారు. ప్రజలే జగన్ కు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం టిడిపి నాయకులు కామిశెట్టి బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్ అందించడంతో పాటు డ్వాక్రా మహిళలు ఆన్లైన్ లో రుణం పొందే సౌకర్యం కల్పించడం హర్షణీయమన్నారు. అదేవిధంగా టిటిడి విషయంలో జగన్, వైసీపీ వారికి అక్కసు తీరక ఖాళీ మద్యం సీసాలతో కుట్ర చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టప్పా మహబూబ్ బాష, రాము నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో పాలకమండలి సమావేశం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక అగస్త్యేశ్వర ఆలయంలో శనివారం తొలి ధర్మకర్తల మండలి సమావేశం దేవస్థానంలో నిర్వహిస్తున్నామని ఆలయ ఈవో మరియు సహాయ కమిషనర్ జే.వెంకట సుబ్బయ్య, ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలక మండలి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొని వివిధ అధివృద్ధి పనుల గురించి, 2026 సంవత్సర మహా శివరాత్రి పండుగ ఏర్పాట్ల గురించి, తదితర అంశాల గురించి చర్చిస్తారని వివరించారు.

## పురుగులు మందు తాగి యువకుడు ఆత్మహత్యాయత్నం



**రామసముద్ర, మేజర్‌న్యూస్ :** రామసముద్రం మండలం, అర్.నడింపల్లి పంచాయతి, ఎగువ బొంపల్లె గ్రామానికి చెందిన ఎం.నవీన్ 21 శుక్రవారం సాయంత్రం ఇంటిలో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డగా అకస్మారక స్థితికి చేరుకున్నాడు.పొలం పనులకు వెళ్లి ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు గమనించి నవీన్ ను వెంటనే 108 వాహనంలో మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆత్మహ త్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## సాయి చరణ్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### యువ నాయకుడికి - ఘన సన్మానం



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఎస్ఈసీ సభ్యుడు రాజోలి వీరారెడ్డి తనయుడు, యువ నాయకుడు రాజోలి సాయి చరణ్ రెడ్డి జన్మదిన వేడుకలను వల్లూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన నివాసంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, సాయి చరణ్ రెడ్డిని శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వల్లూరు వైఎస్ఆర్సిపి నాయకులు నారాయణరెడ్డి, వెంకట సాయి, మురళీధర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ప్రహల్లాద యాదవ్ తదితరులు పాల్గొన్నారు, యువ నాయకుడిగా సాయి చరణ్ రెడ్డి భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని, రాజకీయంగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షంచారు..

# టిడిపి నేత కృష్ణయ్య మృతి

### నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించిన - పుత్తా నరసింహారెడ్డి



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని అదినిమ్మాయపల్లి గ్రామ పంచాయతీ పుష్పగిరి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణయ్య హఠాత్తుగా మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది, విషయం తెలుసుకున్న రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి శుక్రవారం కృష్ణయ్య నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ కృష్ణయ్య తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు, కృష్ణయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి పాల్గొని మృతుడికి నివాళులర్పించారు, అలాగే మండల పరిధిలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు హాజరై కృష్ణయ్యకు తుది గౌరవం అర్పించారు..

## కలసపాడులోని సెయింట్ ఆంటోనీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కలసపాడు,మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాల ఫౌండర్ రెడ్డి చిత్తా బాల్రెడ్డి జయమ్మ నేతృత్వంలో పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి ప్రిన్సిపల్ చిత్తా ప్రభావత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భోగి పండుగ సందర్భంగా భోగిమంటను కరస్పాండెంట్ చేతుల మీదుగా అంటించారు. అనంతరం చిన్నారి విద్యార్థిని విద్యార్థులకు రేగి పండ్లతోను పూలతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. అనంతరం ఆయన సంక్రాంతి పండగ గురించి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో మొట్టమొదటిగా వచ్చే పండుగ సంక్రాంతి అని ఈ పండుగకు కొత్త అల్లుళ్లతో ఇంటిల్లపాది సంతోషంగా సంబరాలు జరుపుకుంటారని అన్నారు. అనంతరం విద్యార్థులు హరిదాసు, శ్రమించే రైతు, గంగిరెద్దుల వేషధారణలో అందరిని ఆకట్టుకునే విధంగా చక్కటి పాటతో అందరినీ ఆనందింప చేశారు. అనంతరం భోగి మంటల చుట్టూ విద్యార్థులు చక్కటి కోలాటాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లాల ఆలయానికి రూ.28 లక్షల ఆదాయం



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** త్రేతాయుగం నాటిచరిత్ర కలిగిన శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి శ్రీ భీములింగేశ్వర స్వామి దేవస్థానములకు సంబంధించి శుక్రవారం నిర్వహించిన వివిధ వేలం పాటల ద్వారా ఆలయానికిరూ. 28,49,000 లక్షలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో కె.వి రమణ తెలిపారు ఒక ఏడాది పాటు నిర్వహణ కోసం నిర్వహించిన వేలం పాటలో తలనీలాలు పోగుచేసుకునే హక్కు గాను రూ. 15,60,000 లక్షలు టెంకాయలు అంగడి నిర్వహణకు రూ. 10,20,000 లక్షలు టెంకాయచిప్పలు పోగుచేసుకునేందుకు రూ. 41,500 వేలుపూజ సామాగ్రి అంగడి రూ. 2,26,00 లక్షలు ఆదాయం లభించింది అన్నారు. స్వామి అమ్మవారికి సమర్పించిన పంచలు చీరల ద్వారా రూ15,00 వందలు వచ్చిందన్నారు పర్యవేక్షణ అధికారి జగన్ మోహన్ రెడ్డి పర్యవేక్షణలో ధ్యాన మందిరంలో ఈ వేలంపాట నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మనారాయణ రెడ్డి మాజీ చైర్మన్ సుంకుగారిరామ సుబ్బారెడ్డి ఆదినారాయణ రెడ్డి నరసింహారెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామ మోహన్ అర్చకులు వేలంపాట దారులుపాల్గొన్నారు.

# గీత కార్మికులకు కొత్త టీఎప్టీలు మంజూరు చేయాలి

### జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు రవిశంకర్ గౌడ్



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** గీత కార్మికులకు కొత్తగా టీఎప్టీలు మంజూరు చేసి వారి జీవనోపాధిని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కడప జిల్లా గౌడ (ఈడిగ)అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.రవి శంకర్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని బీసీ భవన్లో కడప జిల్లా గౌడ అసోసియేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1978, 1983 సంవత్సరం తర్వాత కొత్త టీఎప్టీలు ఇంతవరకు మంజూరు చేయలేదన్నారు. ప్రభుత్వం ఈడిగల జనాభా ప్రాతిపదికన వెంటనే టీఎప్టీలను మంజూరు చేయాలని కోరారు.అప్పుడే తమ కల్లు గీత కార్మికుల వృత్తికి న్యాయం చేసినట్లు అవుతుందన్నారు.గీత కార్మికులకు సరైన ఉపాధి, వనరులు లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.50 సంవత్సరాలు దాటిన కల్లు గీత కార్మికులకు రూ.10వేల చొప్పున పింఛన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా గత 18 నెలలుగా పెండింగ్లో ఉన్న పింఛన్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రమాదవశాత్తు గీత కార్మికులు చెట్టు మీద నుంచి కింద పడితే వారికి రూ.10 లక్షల ప్రమాద బీమా అందించాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వానికి సూచించారు. తద్వారా ఆయా కుటుంబానికి చేయూతనందించవచ్చని చెప్పారు.కడప జిల్లా గౌడ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుబ్రహ్మణ్యం గౌడ్ మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన గౌడ బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.కడప జిల్లాలోని 40 మండలాల నుంచి పాల్గొన్న డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, గౌడ అసోసియేషన్ గౌరవ సలహాదారులు చలపతి రామ్మూర్తి నాయుడు,చలపతి గౌడ్, గోపాల కృష్ణ, శ్రీనివాసులు గౌడ్, గంగాధర్,చంద్రశేఖర్, మునిరత్నం, ఓబులేసు, ప్రసాద్,రాధికా, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**రాజంపేట, మేజర్ న్యూస్;** .తెలుగు వారు ఘనంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సంబరాలను రేపటి నుండి అనగా 10 వ తేదీ నుండి పాటశాల విద్యార్థులకు సెలవులు ప్రకటించిన సందర్భంగా ముందస్తుగా రాయలసీమ విద్యార్థిని విద్యార్థులు భోగిమంటలు వేసి గొబ్బెమ్మ పాటలు పాడుతూ భోగి మంట చుట్టూ తప్పట్లు తడుతూ చక్కగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు.. ఈ సందర్భంగా మేనేజ్మెంట్ మరియు అధ్యాపకుల బృందం విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు గురించి చక్క గా వివరించి ప్రత్యేకంగా సంక్రాంతి విశిష్టత గురించి వివరించారు.

## డబ్ల్యూసిడి పిడిని కలసిన పోర్డ్ సంస్థ జిల్లా డైరెక్టర్ లలితమ్మ



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ పిడి హేమావతి మరియు డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్లను పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు.అదేవిధంగా పిడికి పూలమొక్కని అందించి అన్నమయ్య నూతన జిల్లా కేంద్రంగా మదనపల్లెను ఏర్పాటు చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా మదనపల్లె ఐసిడిఎస్ కార్యాలయంలో కలిసి పోర్డ్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను వారికి వివరించడం జరిగిందని డైరెక్టర్ జల్లా లలితమ్మ తెలిపారు.ముఖ్యంగా ఐసిడిఎస్ చేపట్టే కార్యాక్రమాలకు తమవంతు సంపూర్ణ సహాయ,సహకారాలు ఉంటాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పోర్డ్ బృందం నిర్మల,సుభాషిని జలజ,జయలక్ష్మ,స్వర్ణ,నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి ప్రజా దర్బార్

### టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని రాఘవ రాజుపురం టిడిపి కార్యాలయం నందు శనివారం టీడీపీ పార్టీ ఇంచార్జ్ , కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి భూ సమస్యలు, ఇతరేతర సమస్యలు పరిష్కారం గురించి ప్రత్యేకంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.స్థానిక నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రైల్వే కోడూరు రాఘవరాజుపురం టిడిపి పార్టీ




ఆఫీస్ వద్ద రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి ప్రజలను స్వయంగా కలుసుకుని వారి వినతి పత్రాలను స్వీకరిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను ప్రత్యక్షంగా తెలియజేయవలసిందిగా కోరుతున్నారు.కావున ప్రజలు,మీడియా వారు హాజరు కావలసిందిగా కోరారు.

## సెవెన్ హిల్స్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

### - హాజరైన బిజెపి నేత చల్లపల్లె,ఎమ్మెల్యే తనయుడు జునైడ్ అక్బరీ - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రంగవల్లుల ప్రదర్శన

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని సెవెన్ హిల్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బిజెపి సీనియర్ నేత చల్లపల్లె నరసింహారెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తనయుడు,యువనేత జునైద్ అక్బరీలు హాజరయ్యారు.ముందుగా వీరికి పాఠశాల కరస్పాండెంట్ కె.రఘునాథ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు పి.సరోజమ్మలు అపూర్వ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చల్లపల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృతి,సంప్రదాయాలు,ఆచార,వ్యవహారాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమని,సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతీయులదేనన్నారు.ఇందులో భాగంగా విద్యార్థులు వేసిన రంగవల్లులు చాలా అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు.అనంతరం యువ నాయకులు జునైద్ అక్బరీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని చదువుతోపాటు సామాజిక స్పృహ,భారతదేశంలో జరుపుకునే పర్వదినాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.ముఖ్యంగా మదనపల్లి నియోజకవర్గంలో అన్ని మతాల ప్రజలు ఐకమత్యంతో పర్వదినాలను జరుపుకొని మతసామరస్యాన్ని చాటుతున్నారని ప్రశంసించారు.విద్యార్థులకు మంచి విద్యాబోధనతోపాటు ముందస్తుగా పాఠశాలలో పర్వదినాలను నిర్వహించి చక్కటి అవగాహన కల్పిస్తున్న కరస్పాండెంట్ రఘునాథరెడ్డిని ప్రత్యేకంగా



అభినందించారు.అనంతరం కరస్పాండెంట్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు పర్వదినాలు వాటి యొక్క విశిష్టతను తెలియజేసేందుకు ముందస్తుగా వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు.అందులో భాగంగానే ఈ ఏడాది ముందస్తు సంక్రాంతి వేడుకలు జరుపుకున్నామన్నారు.తమ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి నేత చల్లపల్లి నరసింహారెడ్డి,ఎమ్మెల్యే తనయుడు అక్బరీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీరామ సహదేవ నాయుడు,పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా అక్షర జ్యోతి షేక్ ఫాతిమా జయంతి

**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** భారతదేశ తొలి ముస్లిమ్ మహిళా ఉపాధ్యాయురాలు అక్షర జ్యోతి ఫాతిమా షేక్ 195వ జయంతి సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో నేడు మాలమహానాడు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడతూ భారతదేశం సామాజిక దురాచారాలకు,కుల వివక్షకు, స్త్రీ అణచివేతకు నిలయంగా ఉన్న సమయం అది అటువంటి చీకటి రోజుల్లో,అక్షరమనే ఆయుధంతో సమాజంపై దండెత్తిన ధీర వనిత ఫాతిమా షేక్. సావిత్రిబాయి పూలేను భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా మనం ఎలా గౌరవిస్తామో,ఆమెతో భుజం భుజం కలిపి నడిచిన ఫాతిమా షేక్ ను "భారతదేశపు తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు" గా చరిత్ర గుర్తించింది.జనవరి 9న ఆమె జయంతిని జరుపుకోవడం అంటే, కేవలం ఒక వ్యక్తిని స్మరించుకోవడం కాదు,ఆనాటి సామాజిక సంకెళ్లను తెంచిన ఒక ఉద్యమాన్ని గుర్తుచేసుకోవడమేనని ఫాతిమా షేక్ 1831జనవరి 9న మహారాష్ట్రలోని పూణేలో జన్మించారు ఆమె ఒక సాధారముస్లిం కుటుంబంలో జన్మించారు ఆమె అన్నయ్య పేరు ఉస్మాన్ షేక్ ఆనాటి కాలంలో ఆడపిల్లలకు,అందులోనూ ముస్లిం ఆడపిల్లలకు విద్య నిషిద్ధం పరదా పద్ధతి బలంగా ఉన్న రోజులు అవి కానీ ఫాతిమా షేక్ ఆలోచనలు చిన్నప్పటి నుంచే విభిన్నంగా ఉండేవి హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా స్త్రీలు చదువుకోవడం పాపంగా భావించేవారని కుల వివక్షతో ఆ రోజుల్లోనే దళితులు,శూద్రులు, బహుజనులు, చదువుకు దూరంగా ఉంచబడ్డారు మత ఛాందసవాదంతో స్త్రీల స్వేచ్ఛను హరించారు ఫాతిమా షేక్ జీవితం జ్యోతిరావ్ పూలే మరియు సావిత్రిబాయి పూలేల జీవితంతో పెనవేసుకుని ఉన్న రోజుల్లో దళితులు




మరియు స్త్రీలకు చదువు చెబుతున్నారనే కోపంతో సావిత్రి బాయి పూలే దంపతులను సమాజం వెలివేసిన ఆ జంటను ఫాతిమా షేక్ అన్నయ్య 'ఉస్మాన్ షేక్ష తన ఇంటికి ఆహ్వానించి కేవలం ఆశ్రయం ఇవ్వడమే కాదు,తన చెల్లెలు ఫాతిమా షేక్ ను కూడా పూలే దంపతుల ఉద్యమంలో భాగస్వామిని చేశారు ఉస్మాన్, ఫాతిమా షేక్ జీవితం నేటి తరం మహిళలకు, ముఖ్యంగా మైనారిటీ మరియు అణగారిన వర్గాల మహిళలకు ఒక స్ఫూర్తిదాయక పాఠం ఆమె కేవలం అక్షరాలు నేర్పిన టీచర్ మాత్రమే కాదు,సమాజంలో పేరుకుపోయిన అసమానతలను ప్రశ్నించిన మొదటి తరం విప్లవకారిణి సావిత్రిబాయి పూలే పేరు తలచుకున్నప్పుడల్లా, ఫాతిమా షేక్ పేరు కూడా తలచుకోవడం మన కనీస బాధ్యత ఆమె లేకపోతే పూలే దంపతుల ఉద్యమం ఆరంభంలోనే ఆగిపోయేది ఆమె త్యాగం,ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్ తెగువ వల్లే ఈరోజు బహుజన స్త్రీలు విద్యను అభ్యసించగలుగుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, మాలమహానాడు నాయకులు కె. మురగేష్, అర్పింటి రెడ్డెప్ప, కొత్తూరు చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు

## రైతు భూ హక్కుల భద్రత కూటమి ప్రభుత్వానిదే బాధ్యత.. ఎమ్మెల్యే నల్లారి.!

### పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆర్డీవో శ్రీనివాస్, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి

గుర్రంకొండ మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా గుర్రం కొండ మండలం రైతుల భూమికి పూర్తి హక్కులు కల్పించి వాటికి భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం రీ సర్వే నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసిందని పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

సరిమడుగు గ్రామంలో రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్డీవో శ్రీనివాస్ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రెవెన్యూ రికార్డుల తప్పిదం వల్ల రైతులకు సంబంధించిన భూముల రికార్డులు సక్రమంగా లేకపోవడం రైతు లు తీవ్ర ఆందోళన చెందారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం జగన్ రెడ్డి తీసుకొచ్చిన జీవోలను రద్దు చేసి భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపించారని అన్నారు.

ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ క్షేత్రస్థాయిలో భూ సర్వేలు నిర్వహించి, అవకతవకలను సరిచేస్తూ రైతులకు సంబంధించిన అన్ని హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.



అనంతరం వారి చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాయుని జగదీష్, సింగల్ విండో అధ్యక్షులు మూర్తి స్వామి, మైనార్టీ నాయకులు నౌషాద్, ఎల్లుట్ల మురళి, గ్రామ సర్పంచ్ చలపతి, చలమారెడ్డి, మహాత్మ రెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈడిగ కులస్థుల అభివృద్ధికి కృషి

## జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కె.రవిశంకర్ గౌడ్

## - ఘనంగా కొత్త ఏడాది క్యాలెండర్ ఆవిష్కరణ



వేంపల్లె మేజర్ న్యూస్: ఈడిగ కులస్థుల అభివృద్ధితో పాటు బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కంపరాజు రవిశంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన కడప బీసీ భవన్ లో కొత్త ఏడాది క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం అనేది అందరికీ చెందుతుందని, ఏ ఒక్కరికీ సొంతం కాదని, సంఘం బలోపేతానికి తమ వంతు కృషి అందించాలని కోరారు. సంఘ అభివృద్ధికి సేవ చేసేందుకు ముందుకు వచ్చి బాధ్యతలు చేపట్టాలన్నారు. అలాగే సీనియర్ నేతలు రామ్మూర్తి నాయుడు, లింగమూర్తి గౌడ్ మాట్లాడుతూ కడపలో బీసీ భవన్ నిర్మాణం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఇలాంటి భవనం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ లేదన్నారు. ఈ కార్యక్రమంలో డా. ప్రసాద్ గౌడ్, గోపాల్ కృష్ణ గౌడ్, రాధిక గౌడ్, గంగాధర్ గౌడ్, సురేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చలపతి గౌడ్, చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కడపలో గండికోట ఉత్సవాల సందడి

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



కడప రూరల్ మేజర్ న్యూస్: ప్రతిష్టాత్మకంగా ఈనెల 11, 12, 13 తేదీలలో జరగనున్న గండికోట ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం టిడిపి రాష్ట్ర పొలిట్ సభ్యుడు శ్రీనివాసు రెడ్డి ఆధ్వర్యంలో నగరంలో జాతీయ జెండాల తో యువత ఉత్సాహంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ మాకు నుండి ర్యాలీ ఎర్రముక్కపల్లి సర్కిల్ మీదుగా, వినాయక నగర్, అల్మాస్ పేట, మాసాపేట, అన్నమయ్య సర్కిల్ మీదుగా అప్సర సర్కిల్ నుండి వై జంక్షన్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గండికోట ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు




పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఫస్ట్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పులివెందుల డిఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ లక్ష్యం లేని విద్య వ్యర్థమన్నారు విలువలతో కూడిన చదువు అవసరమని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలను పొందాలని అన్నారు అంతేకాకుండా ఎటువంటి మోసాలకు సమాజంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడానికి మనము జాగ్రత్తలను తీసుకోవాలని చక్కగా వివరించారు తదనంతరం మరో ముఖ్య అతిథి బాల నారాయణ ఫిజిక్స్ లెక్చరర్ మాట్లాడుతూ గురువుల సేవలు ఉపయోగించుకోవాలని ఉన్నత స్థాయికి పొందాలని పేర్కొన్నారు ఆ తర్వాత విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్స్ అనిత నాగేంద్రమ్మ షీలా రోజా లిండ్ రామచంద్రారెడ్డి రామయ్య దస్తగిరి సుధాకర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

# పర్యాటకానికి పర్యాయ పదం 'సీతారామయ్య'

## వర్ధంతి సభలో పలువురి నివాళులు



కడప టౌన్, మేజర్ న్యూస్:దివంగత సిద్దవటం సీతారామయ్య జిల్లా పర్యాటకానికి పర్యాయ పదంగా నిలిచిపోయారని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని గ్రాండ్ ఇన్ హొటల్‌లో సీతారామయ్య మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అధ్యక్షత వహించిన ఇంటాక్ జాతీయ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు లయన్ కె.చిన్నపరెడ్డి మాట్లాడుతూ గండికోట ఉత్సవాలు నిర్వహిస్తున్నారంటే అది సీతారామయ్య ఆలోచన, కృషేనన్నారు. జిల్లాలోని చారిత్రక ప్రదేశాల్లో పర్యటించి వాటి చరిత్ర, విశిష్ఠతలను వెలికి తీయడంతో పాటు ఇతర రాష్ట్రాల్లో సైతం కడప ఖ్యాతిని తెలియజేసేందుకు ఫోటో ఎగ్జిబిషన్లు నిర్వహించారని కొనియాడారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు మాట్లాడుతూ జిల్లా పర్యాటక అభివృద్ధి కోసం సీతారామయ్య అహరహం కృషి చేవారని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లడమే నిజమైన నివాళులర్పించడం అవుతుందన్నారు. రెడ్డి సేవా సమితి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, న్యాయవాది భారవిలు మాట్లాడుతూ నగరంలో ఆయన పేరిట ఒక పార్కు, విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇది పర్యాటక అభిమానులకు స్ఫూర్తి ఇస్తుందన్నారు. తమ పిల్లలు ఉన్నత స్థితిలో ఉన్నారంటే సీతారామయ్య వద్ద చదువు నేర్చుకోవడమే కారణమని నగర ప్రముఖులు పోతుల వెంకట్రామిరెడ్డి కొనియాడారు. వేల మందికి ఉచితంగా ఇంగ్లీష బోదన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ ఇన్ హొటల్ యజమాని వై.చిన్నపరెడ్డి, రచయిత కె.వి. రమణారెడ్డి, డా. వెల్లాల వేంకటేశ్వరాచారి, టి.ఎస్.గౌరీ శంకర్, లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య జోన్ చైర్మన్ ఎ.వెంకట సుబ్బయ్య, గొబ్బూరి కోటేశ్వరరావు, ఎన్.మునికుమార్, ఎ.వి.ఎస్. రాజు పాల్గొన్నారు.

# రెగ్యులర్ కోర్సుల తో పాటు ఆన్లైన్ కోర్సులు చదవాలి

## స్వయం, స్వయంప్లస్ ముక్స్ ప్లాట్ఫామ్ లలో కోర్సులు - ప్రతి విద్యార్థి నమోదు కావాలని వీ..సీ. సూచన

వై..వి. యు.. పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : అధిక నాణ్యత గల విద్యను అందించే స్వయం, మూక్స్ ఆన్‌లైన్ కోర్సులో ప్రతి ఒక్కరూ నమోదు కావాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. పిఎం-యు పిఎం-ఉషా ఆధ్వర్యంలో ఓపెన్ డిస్టెన్స్ ఆన్లైన్ కోర్సులైన స్టడీ వెబ్ ఆఫ్ యాక్టివ్ లర్నింగ్ ఫర్ యంగ్ యాస్పరింగ్ మైండ్ (స్వయం) మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ (మూక్స్) కార్యక్రమాల అమలుపై వర్క్ షాప్ ను విశ్వవిద్యాలయ అన్నమయ్య సెనేట్ హాల్లో నిర్వహించారు. ముఖ్య అతిథి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన మద్రాస్ ఐఐటి ఆధ్వర్యంలో అందిస్తున్న ఆన్లైన్ కోర్సుల ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చున్నారు. బోధనా రంగంలో ఉన్నవారు ప్రొఫెషనల్ గా ఎదగడానికి, విద్యార్థులు ఉద్యోగ ఉపాధి రంగాల్లో ప్రవేశాలకు ఇది చక్కగా ఉపయోగపడుతుందన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. పద్మ మాట్లాడుతూ ఆన్లైన్ కోర్సులను ఖాళీ సమయాలలో చక్కగా వినియోగించుకోవాలని సూచించారు

కీనోట్ స్పీకర్లురాయలసీమ విశ్వవిద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్, యం యం పి టి సి మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వై. నరసింహులు,స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ లోకానంద రెడ్డి



మాట్లాడుతూ మూక్స్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులు గురించి అవగాహన కల్పించడంతోపాటు, నమోదు చేసుకునే విధానం పైన ప్రాక్టికల్ గా విద్యార్థులతో చేయించారు. విశ్వవిద్యాలయ ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ (పి.ఎం.ఉషా) కో ఆర్డినేటర్ డాక్టర్ టి. చంద్రశేఖర్ పలు సూచనలు చేశారు. విశ్వ విద్యాలయ స్వయం ప్లస్ నోడల్ ఆఫీసర్ వర్క్ షాప్ కన్వీనర్ ఎస్.పి. వెంకట రమణ వర్క్ షాప్ యొక్క ఉద్దేశాన్ని వివరించి, కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# పార్వతి దేవిగా వాసవిమాత భక్తులకు దర్శనం

## - అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో విశేష పూజలు

వేంపల్లె మేజర్ న్యూస్: 121 చరిత్ర కలిగిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవిమాత భక్తులకు పార్వతీ దేవిగా దర్శనమిచ్చారు. ధనుర్మాసం నాల్గో శుక్రవారం సందర్భంగా అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మూల విరాట్ అమ్మవారిని పార్వతీదేవిగా ప్రత్యేక అలంకారంతో పల్లకిపై కొలువుతీర్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అలాగే ఆలయంలో ప్రాకారోత్సవం చేశారు. ఆర్యవైశ్య మహిళలు నామావలి, అష్టోత్రాలు పఠించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# వికాస్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి

## - కరస్పాండెంట్ రఫీయా



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక బిడాలమిట్టలోని వికాస్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు నిర్వహించారు. ఆ పాఠశాల కరస్పాండెంట్ రఫీయా ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ వేషధారణలతో పాల్గొని సంక్రాంతి పండుగకు మరింత శోభను తీసుకువచ్చారు. ఆటల, పాటల పోటీలు నిర్వహించి వేడుక చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం మన ఆనవాయితీ అని, పండుగల ద్వారా మన జీవితాల్లో సంతోషాన్ని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పుతాయని వెల్లడించారు. అలాగే ప్రతి ఒక్కరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు

# వైయస్ అవినాష్ రెడ్డి చొరవతో ముద్దనూరులో ఆపనున్న రైలు



పులివెందుల మేజర్ న్యూస్: ధర్మవరం మచిలీపట్నం రైలు గతంలో ముద్దనూరులో ఆపకుండా ఎర్రగుంట్ల మీదుగా విజయవాడ మచిలీపట్నం వెళ్లే రైలును ముద్దనూరులో ఆపే విధంగా కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవతో మాట్లాడి నందుకు జిల్లా ప్రజలు కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని సంఘం నూరుబాషా వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు ఓతుర్ రసూల్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే రైలు ముద్దనూరులో ఆపే విధంగా రైల్వే శాఖ మంత్రి తో మాట్లాడిన కడప ఎంపీ వై ఎస్ అవినాష్ రెడ్డికి జిల్లా ప్రజలందరూ కృతజ్ఞతలు తెలుపుతూ వర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. విజయవాడకు వెళ్లాలన్న పులివెందుల ప్రాంతంలోని ప్రజలు తప్పనిసరిగా ఎర్రగుంట్లకు వెళ్లాల్సి వచ్చేది. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కడప ఎంపీ వైస్ అవినాష్ రెడ్డి చొరవ తీసుకొని ముద్దనూరులో రైలు ఆపే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడటంతో ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు చంద్రమౌళి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ సేవలు ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి
# రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్



రామాపురం మేజర్‌న్యూస్ : రాయచోటి వినాయక వీధి వాస్తవ్యులు పఠాన్ సుభాన్ ఖాన్ తన కుటుంబ సంక్షమం కోసం ఈరోజు ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అధ్యక్షుడు పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాత పఠాన్ సుభహాన్ ఖాన్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు ఆదర్శంగా తీసుకొని నా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు నా కుటుంబ సంక్షమం కోసము ప్రేమాలయం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ (బబ్లూ), వినోద్ కుమార్ నాయక్, దాత కుటుంబ సభ్యులు ఆశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ విద్యారణ్య గురుకులం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



కలకడ మేజర్‌న్యూస్ : కలకడలోని స్థానిక విద్యారణ్య గురుకుల పాఠశాలలో సంస్కృతి, సంప్రదాయాలను పిల్లల్లో పెంపొందించే విధంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ వీరమనాయుడు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల గురించి భోగి,సంక్రాంతి మరియు కనుమ పండుగల ఆవశ్యకత,గొప్పతనాన్ని గురించి వివరించారు.తదుపరి విద్యార్థిని, విద్యార్థులకు మన సంస్కృతిని ప్రతిబింబించేలా రేగిపళ్ళతో ఆశీర్వదించి ,ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులకు రంగోళి, ఖోఖో పోటీలు మరియు విద్యార్థులకు గాలి పతంగులు, కబడ్డి, క్రికెట్ వంటి ఆటల పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా పాల్గొన్నారు.

## శతాబ్ది ఉత్సవాలకు సిద్ధమైన ప్రభుత్వ పాఠశాల




నందలూరు మేజర్ న్యూస్: నందలూరు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నాగిరెడ్డి పల్లి 1926 వ సంవత్సరంలో స్థాపించబడి 2026 సం౹౹ నాటికి వందేళ్ళు పూర్తి అయిన సందర్భంగా ఈనెల 11వ తేది ఆదివారం నాడు పాఠశాల ఆవరణంలో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు పూర్వవిద్యార్థులు తెలియజేశారు. ఉదయం 9 గం౹౹లకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు పూర్వ విద్యార్థులు, గతంలో పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు హాజరై ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఇదే పాఠశాలలో చదివి తిరిగి ఈ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడుగా వచ్చిన జి. కృపానందం (పూర్వవిద్యార్థి) మరియు పూర్వ విద్యార్థుల బృందం సంయుక్తంగా తెలియజేశారు.

# ఈ.సి.ఈ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగాలలో అవకాశాలు పుష్కలం

**- మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీలో అతిథి ఉపన్యాసం - హాజరైన పూర్వ విద్యార్థి దేవరావుల శివమణి**





**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు మిట్స్ అల్యూమిని రిలేషన్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ.సి.ఈ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ రంగాల్లో కెరీర్ ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ పూర్వ విద్యార్థి దేవరావుల శివమణి పాల్గొని ప్రముఖ సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్ సంస్థలయిన రేవచర్,సుమెరు డిజిటల్ సొల్యూషన్స్,హెచ్.సి.ఎల్ సంస్థల్లో ఎంపికై ఉద్యోగాలు సాధించిన తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ.సి.ఈ విద్యార్థులకు సాఫ్ట్‌వేర్‌తో పాటు హార్డ్‌వేర్ రంగాలలో విస్తృతమైన ఉద్యోగావకాశాలు ఉన్నాయని తెలిపారు.పైథన్,జావా,ఫుల్ స్టాక్,వి.ఎల్.ఎస్.ఐ,ఎంబెడెడ్ సిస్టమ్స్,ఎస్క్యూఎల్ వంటి కోర్సులపై నైపుణ్యం సాధిస్తే మంచి కంపెనీలలో ఉద్యోగాలు పొందడం సాధ్యమని సూచించారు.చదువుతోపాటు నిరంతరం కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం,ప్రాజెక్టులపై దృష్టి పెట్టడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు.అల్యూమిని రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగశ్వేత మాట్లాడుతూ శివమణి లాంటి పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడం వల్ల ప్రస్తుత విద్యార్థులకు స్పష్టమైన కెరీర్ దిశ లభిస్తుందని,మిట్స్ యాజమాన్యం విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్ విభాగ అధ్యాపకులు,కో - ఆర్డినేటర్ జి.చరణ్ కుమార్,శివమణి తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యన్. ఎస్. ఎస్. వాలంటీర్లకు సర్టిఫికెట్ల ప్రధానం



నందలూరు మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాజంపేటకు చెందిన జాతీయ సేవా పట్న విభాగము- 1 ఆధ్వర్యంలో మీట్టమిద్దపల్లి నందు 3-1-2026 నుంచి 9-1-2026 వరకు వారం రోజులపాటు నిర్వహించడం జరిగినదని జాతీయ సేవా పథకం యూనిట్ 1 అధికారి డాక్టర్ యల్ .రాజమోహన్ రెడ్డి తెలిపారు.. కార్యక్రమంలో ఆఖరి రోజున 50 మంది విద్యార్థులకు యన్.ఎస్.ఎస్. సర్టిఫికెట్ లను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. పురుషోత్తం గారు మాట్లాడుతూ, విద్యార్థులు చాలా నిబద్ధతతో, ఓపికతో, ఆసక్తితో ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయంగా పూర్తి చేశారని అందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గారి కృషి ఎనలేనిదని కొనియాడారు. జాతీయ సేవా పథకం విభాగము 2 అధికారి కే వెంకట నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, అంకితభావంతో వారం రోజుల పాటు జరిగిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన మిట్టమీది పల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జమాల్ బాషా మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా మా స్కూలును ఎంపిక చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఈ ప్రత్యేక శిబిరం వల్ల మా స్కూలు పరిసరాలు చాలా శుభ్రపడ్డాయని, ఇలాంటి సేవా కార్యక్రమాలను మీరు ఈ వయసులోనే ఎంచుకున్నందుకు మా స్కూలు తరపున మీకు అభినందనలు అని తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని వాలంటీర్లకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చాన్ బాషా, డాక్టర్ ఎన్. చంద్రమోహన్ తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. స్పెషల్ క్యాంపులో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. చివరగా యన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది.

# సరుడు దొంగ అరెస్ట్ .. రిమాండ్ కు తరలింపు

**వేగంగా కేసును ఛేదించిన పుల్లంపేట పోలీసులు**



పుల్లంపేట, మేజర్ న్యూస్ : పుల్లంపేట మండలం పరిధిలో పుల్లంపేట నుండి సీతారాజంపేటకు పోవు రోడ్డు లో జరిగిన మహిళ మెడలోని సరుడు లాక్కొని, కత్తితో బెదిరించి వెళ్ళిన కేసును పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు. జనవరి 5 వ తేదీన పుల్లంపేట మండలం, రామక్కపల్లి హరిజనవాడకు చెందిన సిగమలా అన్నపూర్ణ మరియు ఆమె చెల్లులు చింతోటి ఇందిరమ్మ ఇద్దరు తన గ్రామం నుండి నడుచుకొంటూ పుల్లంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోతూ ఉండగా పుల్లంపేటకు వచ్చు పాత రోడ్డులో పుల్లంగేరు దాటిన తర్వాత సుమారు 100 మీటర్ల వచ్చే సరికే పుల్లంపేట వైపు నుండి ఒక వ్యక్తి మోటార్ సైకిల్ లో వచ్చి ఫిర్యాదు దగ్గర నిలపెట్టి ఫిర్యాది మెడలో ఉన్న 3 తులాల బంగారు సరుడు ను లాక్కొని కత్తితో బెదిరించి బైకు మీద వేగంగా వెళ్ళినాడు. 3 తులాల బంగారు సరుడు విలువ సుమారు రూ.3,50,000/- ఈ ఘటనపై బాధితరాలు ఫిర్యాదు మేరకు పుల్లంపేట పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 03/2026గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్పీ సుబ్బారాయుడు పర్యవేక్షణలో అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి ఆధ్వర్యంలో, సాంకేతిక ఆధారాలు మరియు నిఘా సమాచారంతో విచారణ జరిపి, రాజంపేట టౌన్ అహమద్ నగర్ కు చెందిన రావూరు మోహన్ (41) అను అతను ఈ నేరానికి పాల్పడినట్లు నిర్ధారించారు. రావూరు మోహన్ రాజంపేట పాతబస్టాండ్ లో మోహన్ మొబైల్స్ అనే షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. షాపు సరిగా జరగకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో దొంగతనాలకు పాల్పడుతున్నాని రావూరు మోహన్ పోలీసులకు వెల్లడించినట్లు తెలిసింది. 9 వ తేదీ ఉదయం 10.30గాపీ గంటలకు, పుల్లంపేట మండలం, సీతారాం పేట గ్రామం దగ్గర ఉన్న పుల్లంగేరి బ్రిడ్జి వద్ద, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు మరియు రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు సూచనల మేరకు, పుల్లంపేట ఎస్ఐ చిన్న రెడ్డప్ప మరియు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ విజయ్ భాస్కర్, కానిస్టేబుల్ ప్రసాద్, బాబు మరియు హెూంగార్డ్ ఈశ్వర్ లు నిందితున్ని చాకచక్యంగా అరెస్టు చేశారు. అతని వద్ద నుండి నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్, నేరానికి ఉపయోగించిన కత్తి తో పాటు ఈ కేసుకు సంబంధించిన దొంగ సొత్తు 3 తులాల బంగారు సరుడు విలువ సుమారు రూ.3,50,000/- ను స్వాధీనం చేసుకోవడం జరిగింది .
కేసును విజయవంతంగా ఛేదించడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు ఎవరికైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరడమైనది.

# బద్వేలులో ప్రెస్‌క్లబ్‌కి స్థలం మంజూరు చేయాలని ఆర్డీఓకి వినతి

## ఏపీ ఎంఎస్ అధ్యక్షుడు ఆవుల కిషోర్



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు బద్వేల్ లో ప్రెస్ క్లబ్ కోసం స్థలాన్ని మంజూరు చేయాలని కోరుతూ స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆర్డిఓ చంద్రమోహన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఆవుల కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం సమాజంలో ప్రజా సమస్యలపై పోరాడు తున్న జర్నలిస్టులకు బద్వేల్‌లో కనీసం ప్రెస్‌క్లబ్ కూడా లేకపోవడంతో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. వార్తా సేకరణల కోసం అనేక అవస్థలు పడుతున్న జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఇప్పటికే అనేక దఫాలుగా అధికారులకు విన్నవించి ఉన్నామని తెలిపారు. ఆ మేరకు స్పందించిన ఆర్డిఓ చంద్రమోహన్ బద్వేల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలాన్ని తప్పనిసరిగా మంజూరు చేస్తామని ఏపీ ఎంఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు. ఆమేరకు ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకోవడానికి భవనం నిర్మాణం కోసం నిధులను కూడా సమకూర్చుకోవాలని అప్పుడే బద్వేల్లో ప్రెస్ క్లబ్ ఏర్పడి జర్నలిస్టులకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు దేవిరెడ్డి వెంకట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రఘు రాములు, వర్కింగ్ సెక్రటరీ సురేష్ బాబు, సహాయ కార్యదర్శి ఏ. కిషోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రహీమ్, రవికుమార్, చాంద్ బాషా, చీదెళ్ల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేటి సూర్య దినపత్రిక వార్తకు స్పందన స్పందించిన అధికారులు



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ గుడి బ్యాక్ సైడ్ వీధి సుంకులమ్మ గుడి నారాయణ కాలేజీ రోడ్డులో వీధిలైట్లు ఉన్న వాటి వల్ల ఎటువంటి ఉపయోగం లేదని వార్త సూర్య పత్రికలో ప్రచురితమైన విష యం విధితమే.. వీధిలైట్లు వెలగకపోవడంతో విషపురుగులు రోడ్డుపైకి వస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు ఈ విషయాన్ని సూర్య పత్రిక తెలియజేయడంతో పత్రికలో వార్త ప్రచారం కావడం పట్ల సంబంధిత అధికారులు స్పందించి శుక్రవారం చౌడమ్మ వీధి బ్యాక్ సైడ్ వీధిలో వీధిలైట్లకు మరమ్మతులు చేపట్టారు.. అలాగే వీధుల్లో విద్యుత్ స్తంభాలకున్న లైట్లు సరిచేసి కొత్త వాటిని ఏర్పాటు చేశారు. దీంతో ఆప్రాంత ప్రజలు సూర్య విలేకరులకు ధన్యవాదాలు తెలిపారు.

## రాధిక హైస్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**గోపవరం, మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణ పరిధిలోని రాధిక హైస్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అందమైన రంగవల్లులు వేయడం, గాలిపటాలు ఎగురువేయడం జరిగింది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన చక్కని సంప్రదాయ నృత్యాలు, గొబ్బిళ్ళ పాటలు అందరిని అలరించాయి. విద్యార్థులు ఎంతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామన బోయిన విజయభాస్కర్, హెడ్మాస్టర్ శ్రీ రామ్ బుజ్జి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటి 25 లక్షలు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు

## కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** కమలాపురం నియోజకవర్గం పరిధిలోని కొప్పర్తి పారిశ్రామిక వాడలో జనవరి 23,24,25 తేదీల్లో నిర్వహించనున్న దిన్ ఇజితిమా కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తోందని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ తెలిపారు.దాదాపు ఐదు రాష్ట్రాల నుంచి సుమారు ఐదు లక్షల మంది ముస్లింలు హాజరయ్యే ఈ మహత్తర దిన్ ఇజితిమా కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రూ.1.25 కోట్లు (కోటి 25 లక్షలు) నిధులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ ఇజితిమా కార్యక్రమం అన్ని విధాల ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించేందుకు కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సంబంధిత అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ పనులను సులభతరం చేస్తున్నారని తెలిపారు.కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ విద్యుత్,మైనారిటీ సంక్షమ శాఖలు సహా అన్ని జిల్లా అధికారులకు ముస్లిం సోదరులకు పూర్తి సహకారం అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కోటి 25 లక్షల నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ముస్లిం సమాజం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎం.ఎ.షరీఫ్ కి, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి,జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కి,విద్యుత్ శాఖ అధికారులు, మైనారిటీ శాఖ అధికారులు, ఏపీఐఐసి అధికారులు,కార్యక్రమంలో పనిచేస్తున్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ముస్లింల భద్రత,సంక్షమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడూ అండగా ఉంటారని మన్సూర్ అక్బర్ స్పష్టం చేశారు.అలాగే మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్,షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షంచారని ఆయన తెలిపారు.

## గోపికృష్ణ సెంట్రల్ స్కూల్ నందు ఘనంగా సంక్రాంతి వేడుకలు



**ప్రొద్దుటూరు టౌన్, మేజర్ న్యూస్:** రానున్న సంక్రాంతిని పురస్కరించుకొని, శుక్రవారం కడప జిల్లా ,ప్రొద్దుటూరులోని ,స్థానిక దొరసాని పల్లెలో ఉన్న, గోపికృష్ణ సెంట్రల్ స్కూల్ నందు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . స్కూళ్లకు రేపటి నుంచి సంక్రాంతి సెలవులు రానుశీడడంతో సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్టు గోపికృష్ణ విద్యాసంస్థల అధినేత కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి తెలియజేశారు. ఈ సంక్రాంతి సంబరాలలో విద్యార్థిని, విద్యార్థులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా, సచివాలయ వ్యవస్థ, పాడిపంట,భోగిమంట,కోలాటం, అమ్మవారి వేషధారణలతో, విద్యార్థులు అలరించారు. ప్రతి ఏటా సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడంలో గోపికృష్ణ సెంట్రల్ స్కూల్ ఎప్పుడు ముందుంటుందని విద్యార్థులకు పండుగలు, వాటి ప్రాముఖ్యతను , సాంప్రదాయ విలువలను తెలియజేసేందుకే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కరస్పాండెంట్ కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగయ్య , సందీప్ రెడ్డి , విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయ ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎర్రసాల పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని ఎర్ర సాల ఎంపీపీఎస్ హరిజనవాడ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా సంక్రాంతి పోటీల్లో భాగంగా భోగి మంటలు వేసి, విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. అలాగే విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యత్వ ఎనర్జీ సొల్యూషన్స్ క్యాంపస్ సెలక్షన్స్‌లో వై.యస్.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక కొర్రపాడు రోడ్డు లోని వై.యస్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం హైదరాబాద్ కు చెందిన యత్వ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కళాశాలలోని ఫైనల్ ఇయర్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ ఆధారంగా నియామకాలు చేపట్టారు. ఈ ఇంటర్వ్యూలలో 9 మందిని టెస్ట్ ఇంజనీర్లు ఎంపిక చేసుకున్నారు. హైదరాబాదుకు చెందిన కంపెనీ ప్రతినిధులు శ్రీనాథ్ మరియు రాంబాబుల ఆధ్వర్యంలో ఈ ఎంపికలు జరుగగా, ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రొఫెసర్ జయ చంద్ర రెడ్డి, ఫాకల్టీ ఆఫ్ ఇంజినీరింగ్ డీన్ నాగరాజు అభినందించారు. ప్రిన్సిపాల్ విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఇంకా మంచి విజ్ఞానంతో ఇంతకంటే పెద్ద పెద్ద కొలువులు సాధించి తల్లిదండ్రులను బాగా చూసుకొని, అలాగే చదివిన కళాశాలకు మంచి పేరు సాధించి పెట్టాలని చెప్పారు. డీన్ నాగరాజు మాట్లాడుతూ మీరు ఇంకా 100 మందికి ఆదర్శంగా ఉంటూ వారి అభ్యున్నతికి పాటుపడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం అంతయు ప్లేస్మెంట్ అధికారి హరినాథ్ రెడ్డి, అకడమిక్ కన్సల్టెంట్స్ నాయుడు, శ్రీహరి ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన విద్యార్థి విద్యార్థులను టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబర్స్ అభినందించారు.

## ఎస్‌టియు రాష్ట్ర శాఖ ముద్రించిన స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

### - విద్యార్థులు కష్టపడి చదవాలి- ఎంఈఓ రమణయ్య



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** ఎస్‌టియు రాష్ట్ర శాఖ ముద్రించిన పదవ తరగతి స్టడీ మెటీరియల్‌ను కీ.శే. జి. వెంకటసుబ్బన్న, సైన్స్ టీచర్ జ్ఞాపగార్ధం వారి కుమారుడు నాగేంద్ర టీచర్ దువ్వూరు మండలంలోని ఉన్నత పాఠశాలలకు పంపిణి చేయుటకు గాను ఎంఈఓ రమణయ్యతో స్టడీ మెటీరియల్ ను శుక్రవారం ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎంఈఓ రమణయ్య మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఆయన సూచించారు. పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందించినందుకు టీచర్ నాగేంద్రను అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎస్ టి యు దువ్వూరు మండల కార్యకర్తలు వెంకటేశ్వర బాబు, రమేష్, నాగరాజు, భాస్కర్, రవి, ఈశ్వర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

### ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఓ వెంకట్రామిరెడ్డి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం ఆ పాఠశాలలో చిన్నారులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వివిధ వేషధారణలతో పాల్గొని సంక్రాంతి పండుగకు మరింత శోభను తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఓ వెంకట్రామిరెడ్డి హజరై మాట్లా డుతూ పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, ఆయురా రోగ్యాలు, క్రమశిక్షణతో ఎదగాలని విధ్యార్థులను సూచించారు. విధ్యా ర్థుల్లో దాగివున్న సృజనాత్మకత, సంప్రదాయ వేషధారణ తనను ఎంతో ఆకట్టుకుందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎంఇఓ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా సేవా సత్సంగం నూతన కమిటీ ఎన్నిక





**రాజంపేట,మేజర్‌న్యూస్;** పట్టణానికి చెందిన ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత కార్యదర్శి కాకర్ల రాముడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీ భగవాన్ గీతా సేవా సత్సంగం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గీతా సేవా సత్సంగం అధ్యక్షులుగా నాగా వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శిగా బొట్టా రామచంద్రయ్య నాయుడు, కోశాధికారిగా చీనేపల్లి చెంగయ్యలను ఎన్ను కున్నారు. ఉపాధ్యక్షులుగా తుంగా వెంకటరమణారెడ్డి, బద్వేలు సుబ్బరాయుడు, పూల సుబ్బయ్య, బొమ్మ రామసుబ్బమ్మ, ఆకేపాటి మహేశ్వరమ్మలను సహకార్యదర్శులుగా రాజా మదనమోహన్ రెడ్డి, యతిరాజం హరినాథ్ శర్మ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నాగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ భగవాన్ గీతా సేవా సత్సంగం ద్వారా సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు.

## కుర్రా మణి అరుదైన గౌరవరవం



**నందలూరు మేజర్‌న్యూస్:** మానవసేవే మాధవసేవ సేవే మార్గం సేవే లక్ష్యం అనే సంకల్పంతో లైన్స్ క్లబ్ అండ్ వాకర్స్ క్లబ్ మేము చేసే సేవా కార్యక్రమాలకు గాను చానియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు డాక్టర్ రేట్ ఎంపిక చేయడం జరిగినది అని కుర్రా మణి తెలిపారు. ఈనెల 11వ తేదీ ఢిల్లీలో డాక్టర్ పురస్కార పత్రం మరియు మెడల్ మెమెంటో బహుకరించడం జరుగును నాతల్లిదండ్రులకు. గురువులకు. మా లైన్స్ క్లబ్ సభ్యులు మరియు వాకర్స్ క్లబ్ సభ్యులు. మానవతా స్వచ్ఛంద సేవ ట్రస్ట్ సభ్యులు.నందలూరు మండల పుర ప్రజలకు. పత్రికా విలేకరులకు. నాతోటి స్నేహితులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని లయన్ కుర్రా సుబ్రమణ్యం (కుర్రా మని) అన్నారు. శ్రీనందలూరు మండలంలో మేము చేసే సేవా కార్యక్రమాలు. అనాధ మృతులకు అంత్యక్రియలు , మానవత శాంతిరథం, మానవత బాడీ ఫ్రీజర్లు , విశ్రాంతి వృద్ధులకు బెంచీలు ,పశు సంరక్షణ నీళ్ల తోట్లు , గవర్నమెంట్ హాస్పిటల్లో మంచాలు బెడ్స్ ,పచ్చదనానికి మొక్కలు నాటడం, శిథిలమైన అవధూత కాలప్ప గుడి నిర్మాణం , 15, లక్షలు ఖర్చుతో మానవత షెల్టర్ నిర్మాణ, రెండు సంవత్సరాలు కరోనా టైంలో సేవలు అందించడం, అనాధాశ్రమలలో సేవలందించడం , నెల నెల వృద్ధులకు అల్పాహారం చల్లటి కూలింగ్ వాటర్ చలివేంద్రులు , యాచకులకు చలికాలం దుప్పట్లు పంపిణీ. ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు మా మానవతా లైన్స్ క్లబ్ వాకర్స్ క్లబ్ సభ్యులు సహాయ సహకారంతో నందలూరు మండలంలో నిర్వహిస్తున్న కారణంగా ఈ డాక్టరేట్ ఎంపిక చేయడం జరిగినది అని అన్నారు.

## ఘనంగా జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నందలూరు మేజర్ న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు ముందుగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు అనంతరం హరిదాసు బుడబుక్కల వేషధారుల విన్యాసాలు సోదెమ్మ పాత్ర పోషణ భోగి మంటలు ఆటపాటలతో విద్యార్థులు అలరించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ సంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, నాగిశెట్టి లక్ష్మనారాయణ, బోగా వెంకటసుబ్బయ్య, జీ.వి. ప్రసాదరావు, విజయ కుమారి, గౌరీ, జ్యోతి ప్రియ, గీత, మస్తాన్, ఆర్.వి. రమణమ్మ, గొంటుముక్కల వెంకటరమణ, సురేష్, సంపత్ పవన్ కుమార్, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి, నాగలక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

- సాంప్రదాయ వస్త్రాలలో అలరించిన సాయివిద్యానికేతన్ విద్యార్థులు
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి
- విద్యార్థులు సంస్కృతి,సంప్రదాయాను అలవర్చుకోవాలని సూచన



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లెలో గల సాయి విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ నందు ముందస్తు సంక్రాతి సంబరాలు అంబరాన్నంటాయి.శుక్రవారం నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైస్కూల్ కరెస్పాండెంట్ మోడెం శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఇందులో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి,తెలుగు సంస్కృతికి అద్దం పట్టడంతోపాటు బోగి మంటలు వేసి ముగ్గులు వేసి వివిధ రంగులతో వాటిని అలంకరించారు.అందులో గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు.పతంగులు ఎగురవేసి సంక్రాంతి ప్రత్యేకతను చాటిచెప్పారు.తెలుగు లోగిళ్ళలో అతిపెద్ద తొలి పండుగ సంక్రాతి విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు గొప్పతనాన్ని చాటి చెప్పారు.అనంతరం వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎంఈఓ ప్రభాకర్,హైస్కూల్ కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావు,నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు పద్మావతమ్మ,కోశాధికారి కృష్ణ పూజిత,ప్రధాన కార్యదర్శి గొంగడి కృష్ణమూర్తిలు జ్ఞాపికులను బహుకరించారు.అనంతరం ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగ అతిపెద్దదన్నారు.గ్రామీణ జీవనానికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి అన్నారు.ఈ పండుగను గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ అత్యంత ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.బాల్యం నుంచే విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకొని వాటిని గౌరవించి,పాటించాలన్నారు.మోడెం శ్రీనివాస రావు మాట్లాడుతూ నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హై స్కూల్ నందు ఆహ్లాదకరమైన వాతావరణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ వేడుకల వల్ల విద్యార్థులకు నేటి నుంచి వచ్చే పండుగ సెలవులల్లో పండుగ ప్రాధాన్యతను గుర్తించగలరన్నారు.సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పద్మావతమ్మ,కోశాధికారి కృష్ణ పూజిత,ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తిలు మాట్లాడుతూ ప్రాశ్చత్య పోకడలతో గ్రామీణ భారతీయ సంస్కృతి కనుమరుగు కాకుండా విద్యార్థులను చైతన్య పరచాల్సిన అవసరం చాలా ఉందన్నారు.ఇందులో భాగంగానే ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించి పండుగ ప్రత్యేకతను చాటి చెప్పడం జరిగిందన్నారు.ఈ సంక్రాంతి పండుగతో గ్రామీణ వ్యవసాయం,రైతుల సంక్షమం,పశు సంపద సంరక్షణ గురించి పర్యావరణ హితంగా ఎలా ముందుకు సాగాలో చాటిచెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్.ఎం.రెడ్డెప్ప,ఉపాధ్యాయులు ప్రతాప్, హైమావతి, బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలిక విద్య కోసం ఫాతిమా షేక్ సేవలు అమోఘం

- కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆమె జయంతి - నివాళులర్పించిన షేక్ రెడ్డి సాహెబ్,డా.ఎస్.కే.బాషా




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 196వ జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 9న జరుపుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్,డాక్టర్ ఎస్.కే బాషాలు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి సాహెబ్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషాలు మాట్లాడుతూ సమాజంలోని అణగారిన వర్గాల కోసం,ముఖ్యంగా బాలికల విద్య కోసం ఆమె చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు.1831,జనవరి 9వ తేదిన ?పూణే,మహారాష్ట్రలో జన్మించారని గుర్తు చేశారు.షేక్ పాతిమా ఆమె తన సోదరుడైన మియాన్ ఉస్మాన్ షేక్‌తో కలిసి నివసించేవారన్నారు.అప్పట్లో జ్యోతీరావ్ పూలే దంపతులు తక్కువ కులాల వారికి చదువు చెబుతున్నారని సమాజం వారిని వెలివేసినప్పుడు,ఉస్మాన్ షేక్ తన ఇంట్లోనే వారికి ఆశ్రయం కల్పించారని సావిత్రీ బాయి పూలేతో అనుబంధం?ఫాతిమా షేక్ మరియు సావిత్రీబాయి పూలే ఇద్దరూ కలిసి ఒకే ఉపాధ్యాయ శిక్షణ సంస్థలో చదువు కున్నారన్నారు.?ఆధునిక భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా వీరిద్దరూ కలిసి చరిత్ర సృష్టించారు.1848లో పూలే దంపతులు ప్రారంభించిన పాఠశాలలో ఫాతిమా షేక్ బోధన ప్రారంభించారు.సామాజిక పోరాటం ?ఆ రోజుల్లో దళితులు మరియు ముస్లిం బాలికలకు విద్యను అందించడం ఒక సాహసంగా ఉండేదని పేర్కొన్నారు.సమాజం నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చినా ఆమె ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి పిల్లలను పాఠశాలకు రప్పించేవారు.కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశ సేవకు అంకితమైన వారిని గుర్తించి, వారి సేవలను స్మరించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.ఆమె సేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 8వ తరగతి పాఠ్యపుస్తకాల్లో ఆమె గురించి ప్రత్యేక పాఠాన్ని చేర్చిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహబూబ్ పీర్,ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## తులసి ఎడ్యుకేషన్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలోని తులసి ఎడ్యుకేషనల్ అకాడమీ అధినేత్రి మేకపాటి తులసి మేడం ఆధ్వర్యంలో తులసి హైస్కూల్ ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మన భారతీయ హైందవ సంస్కృతి సంప్రదాయాల విశిష్టత, గొప్పతనాన్ని విద్యార్థులకు శ్రీమతి తులసి తన ప్రసంగంలో తెలియజేశారు. తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు మంచి పట్టువస్త్రాలు ధరించి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా మంచి వినోదాన్ని ప్రజెంట్ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి పగడాల వరలక్ష్మ, మైసూరివారిపల్లి జనసేన సర్పంచ్ సంయుక్త, రైల్వే కోడూరు బిజెపి మండల అధ్యక్షులు సాయం శ్రీధర్, జనరల్ సెక్రటరీ కుప్పాల కిరణ్, మహిళా నాయకురాలు శ్రీమతి కుప్పాల జ్యోతి, విహెచ్ పి దరిశ వెంకటరెడ్డి , ఉపాద్యాయులు, మరియు హైస్కూల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు మొదలగు వారు హాజరై మన హైందవ సంస్కృతి సంప్రదాయాల విశిష్టత, గొప్పతనాన్ని విద్యార్దులకు వారి ప్రసంగం ద్వారా తెలియజేయడం జరిగింది.

## క్రీడాకారులను ప్రోత్సహించడానికి పీలేరు ప్రీమియర్ లీగ్

### ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూరి



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను శుక్రవారం మధ్యాహ్నం అట్టహాసంగా ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు, ఖాదర్, వగల్ల టిడిపి యూనిట్ ఇంచార్జ్ వెంకటరత్నం (వెంకీ). ముఖ్య అతిధులును పి పి ఎల్ టోర్నమెంట్ జరిగే ప్రదేశానికి ఘన స్వాగతం పలికి దుశాలవాలతో సన్మానించారు కార్యనిర్వహకులు. అనంతరం టాస్ వేసి ఇరుజట్లను పరిచయం చేసుకొని బ్యాటింగ్ బౌలింగ్ ఆడారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పురం రామ్మూర్తి మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణంలో ఆటను ఆటగాను స్ఫూర్తిదాయకంగా ఆడాలని ఎటువంటి విభేదాలకు బేసిజాలకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని అన్నారు. కార్యనిర్వాహకులు కూడా సమయమునంతో క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు. సంక్రాంతి వరకు జరిగే ఈ క్రికెట్ టోర్నమెంట్ మొదటి బహుమతి 20000 రెండో బహుమతి 15000 గా మాన్ అఫ్ దిమ్యాచ్, మ్యాన్‌ఆఫ్‌దిసిరీస్, ఫీల్డ్‌లు బహుమానంగా ఇవ్వబడతాయని కార్యనిర్వహకులు చైతన్య శ్రీహరి, రెడ్డి శివ తెలిపారు.

# తపస్య పాఠశాలలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు



కలికిరి మేజర్ న్యూస్: కలికిరి రెడ్డివారి పల్లి నందు గల తపస్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు కరస్పాండెంట్ ఎం రామాంజులు నాయుడు మరియు క్యాంపస్ ఇంచార్జ్ ఎం శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణమంతా రంగురంగుల రంగవల్లికలతో గొబ్బెమ్మలతో,పచ్చని తోరణాలు, పూలమాలలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఈ సందర్భంగాకరస్పాండెంట్ రామాంజులు నాయుడు మాట్లాడుతూ సంక్రాంతి హిందువుల పండుగలలో ముఖ్యమైనదని, ఇది మూడు రోజులు జరుపుకునే పెద్ద పండుగని, అవి భోగి, మకర సంక్రాతి, కనుమ మూడు రోజులని పండుగ ప్రాముఖ్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పండుగను ఎలా నిర్వహిస్తారో అదే రీతిలో పాఠశాల ఆవరణంలో పండుగను కన్నుల విందుగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ సాంప్రదాయ దుస్తులలో, పట్టు పరికిణలలో తెలుగుదనం ఉట్టిపడేలా అందంగా ముస్తాబయ్యారు. చిన్నపిల్లలకు భోగి పళ్ళపోసి, హరిదాసు కి కానుకలు సమర్పించారు. అనంతరం భోగి మంటలు వేసి, డబ్బు వాయిద్యాల నడుమ విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి గొబ్బి పాటలకు అందెలు వేశారు. కొందరు ఉపాధ్యాయులు పిండి వంటలు వండుకుని వచ్చి అందరికీ పంచి పెట్టారు. సంక్రాంతి సంబరాలను తెలియపరుస్తూ విద్యార్థులు వివిధ రకాల నృత్య ప్రదర్శన, నాటికలు ఉపన్యాసాలు చేశారు. గంగిరెద్దుల సందళ్ళతో, డప్పు వాయిద్యాలతో, భోగిమంటలతో, పిల్లల అల్లరులతో పాఠశాల ఆవరణమంతా సందడిగా వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాధవి, ప్రేమలత, తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యూష హైస్కూల్లో వేడుకగా సంక్రాంతి సంబరాలు



పుల్లంపేట, మేజర్ న్యూస్; ప్రత్యూష హై స్కూల్ నందు సంప్రదాయ వాతావరణంలో "సంక్రాంతి సంబరాలు" ఎంతో ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులందరూ సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని, సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారు. విద్యార్థులు వివిధ సంప్రదాయ ఆటలు, గోబ్బేమ్మ పాటలు, కోలాటం పాటలు లాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. చిన్నపిల్లలకు భోగి పళ్ళు తలపై పోసి దీవించారు. ముగ్గుల పోటీలు, పతంగి పోటీలు నిర్వహించారు. భోగి మంటను ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు. పాఠశాల అధ్యాపకులు మరియు సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంక్రాంతి సంబరాలు పాఠశాల లో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోతాయని , అందరు స్వీట్స్ పంచుకొని ఒకరికొకరు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టీవీ రాజశేఖర్ ఇన్చార్జులు నరసింహులు, రాధ, రవి ఉపాధ్యాయులు వాసుదేవరాజు, సురేష్, కృష్ణ రహిమాన్, సరళమ్మ, ప్రసన్న, మహబూబ్బి, రజిని, నిషిత, బాబి, నాగలక్ష్మ, నందిని మొదలగు వారు పాల్గొన్నారు.

## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు లోని వివిధ శాఖలకు చెందినవారు నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగినది. అంతేకాకుండా నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక అని, ఎలాంటి ఒత్తిళ్లకు భయపడకుండా యదార్ధ విషయాన్ని ప్రచురించేదే నేటి దినపత్రిక సూర్య అని వక్తలు తెలిపారు అంతేకాకుండా యాజమాన్యానికి పనిచేసే ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.

## అందరి అభిమానాన్ని చూరగొంటున్న నాయకుడు నాగూర్ వలి

### - హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ ప్రశంసలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అటు రాజకీయాలలో,ఇటు సేవా కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషిస్తూ నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) అందరి అభిమానాన్ని చూరగొంటున్నారని టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్ ప్రశంసించారు.గురువారం నాగూర్ వలి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగిన సంగతి విధితమే.అయితే మంత్రి నారా లోకేష్ బాబుతో సమావేశం ఉన్న కారణంగా పుట్టినరోజు వేడుకలకు హాజరు కాలేకపోయారు.దీంతో శుక్రవారం నాగూర్ వలిని శాలువాతో పఠాన్ ఖాదర్ ఖాన్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.రాజకీయాల్లో తనకు ఎంతో ఆత్మీయుడు,సోదర సమానుడు అయినటువంటి నాగూర్ వలి టిడిపిలో అంచలంచెలుగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహిస్తూ అధిష్టానం దృష్టిని ఆకర్షించారని,ఇటీవల ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులుగా నియమితులై ఆర్టీసీ కార్మికుల శ్రేయస్సుకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు,సలహాలతో నడుచుకుంటూ పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు.పార్టీ కార్యకర్తలకు ఏకష్టం వచ్చినా తానున్నానంటూ భరోసా కల్పించే నాగూర్ వలి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షంచారు.

## కోనేరు ప్రారంభోత్సవం కార్యక్రమంలో హాజరైన జనసేన నేత రామా శ్రీనివాస్



సుండుపల్లె మేజర్ న్యూస్ : టి.సుండుపల్లి మండలం పెద్దబలిజపల్లి గ్రామంలోని శ్రీసిద్దేశ్వర శ్రీ కూటాలమ్మ ఆలయాల ప్రాంగణంలో పెద్దబలిజపల్లి, గుట్టకాడబలిజపల్లి, మలక్కగారిపల్లి, ఏటిగడ్డరాచపల్లి, యల్లారెడ్డిగారిపల్లి, అగ్రహారం తదితర గ్రామాల ప్రజలు దాతృత్వంతో నూతనంగా నిర్మించిన కోనేరును సాంస్కృతి సంప్రదాయం పద్ధతిలో అర్చకులు హరికృష్ణ స్వామి చేతులు ద్వారా భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రారంభించిన శుభ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ సీనియర్ నేత రామా శ్రీనివాస్ మాట్లాడుతూ కోనేరు నిర్మాణానికి అవసరమైన విరాళాలు ఇచ్చిన దాతలకు హార్థిక శుభాకాంక్షలు మరియు ఈ కార్యక్రమాన్ని అన్ని రకాల అహర్నిశలు కృషి చేసిన గ్రామపెద్దలకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్త నంద్యాల లక్ష్మకర్ గారు,కోనేరు నిర్మాణ మొదటి దాత మరియు శ్రమజీవి నాగరాజ,ఈశ్వరుని విగ్రహాన్ని ఏర్పాటు చేసిన జయరామయ్య,కోనేరు దాతలు మరియు గ్రామ పెద్దలు అన్నయ్యగారి సిద్దయ్య,రాచయ్య,సిద్దయ్యలు,వెంకటయ్యలు,శివశంకర్ లు,శ్రీరాములు, మునిరత్నం, వెంకటరమణ, నితిన్,రవీంద్ర,రామకృష్ణ, సుధీర్,దినేష్, వినయ్ తదితర గ్రామస్థులు భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విచ్చేశారు.

## టిడ్కో సముదాయాల వద్ద ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

### - హాజరైన మునిసిపల్ కమిషనర్ ప్రమీల




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్రాంతి సంబరాలలో భాగంగా వెంకప్పకోట,టిడ్కో ఇండ్ల వద్ద మదనపల్లె పురపాలక సంఘం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సంబరాలకు మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఇందులో భాగంగా ముగ్గుల పోటీలు,మ్యూజికల్ చైర్స్, స్పూన్ బాల్స్,కోకో మరియు కబడ్డీ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ కె.ప్రమీల మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏపీ ప్రభుత్వం సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తోందన్నారు.అదేవిధంగా సంక్రాంతి పర్వదినం యొక్క ఆవశ్యకతను ప్రజలకు ఆమె వివరించారు.అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమములో టిడ్కో సిబ్బంది మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవకు ప్రతిఫలం గా ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు



సంబేపల్లి మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ,క్రమశిక్షణతో పార్టీ తీసుకొచ్చిన సంక్షమ పథకాలను ,అభివృద్ధిని ప్రజలకు వివరించి సేవలందించిన ముగ్గురు టిడిపి కార్యకర్తలకు సేవకు ప్రతిఫలంగా ప్రశంసాపత్రాలను రాయచోటి టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. శనివారం రాయచోటిలోని టిడిపి కార్యాలయంలో సంబేపల్లి మండలానికి చెందిన యువగలం నాయకులు మండిపల్లి సిద్ధారెడ్డి, సాంబశివారెడ్డి,సహదేవ రెడ్డిలకు ప్రశంశాపత్రాలను అందజేశారు. వారు మండలంలో టిడిపి పార్టీ చేపట్టిన పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని దానికి ప్రశంసా పత్రాల అందజేయడమే నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా యువ గళం సిద్ధారెడ్డి మాట్లాడుతూ మేము పార్టీకి చేసిన సేవలను గుర్తించి మాకు ప్రశంసా పత్రాలు అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు పార్టీ కోసం కష్టపడ్డ వారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రశంసా పత్రాలు మాలో ఇంకా ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపుతాయి అన్నారు. మా సేవకు ప్రతిఫలంగా ప్రశంసా పత్రాల అందజేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు నారా లోకేష్ కు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ



సంబేపల్లి మేజర్ న్యూస్ : సంబేపల్లి మండల ఎస్టీయూ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్ టి యు అకాడమిక్ కమిటీ రూపొందించిన ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ను శుక్రవారం తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఈ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఎస్టియు సంఘం ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఈ మెటీరియల్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మండలంలోని ప్రతి విద్యార్థి ఈ మెటీరియల్ ను ఉపయోగించుకొని మంచి మార్కులు సాధించాలని కోరారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలోనే 250 మంది విద్యార్థులకు 20వేల రూపాయలు హెచ్చించి పుస్తకాలు అందచేస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సర పబ్లిక్ పరీక్షల కు ఈ మెటీరియల్ లోనే సిలబస్ రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, సీనియర్ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి డివిజనల్ కన్వీనర్ మురళి కుమార్, వెంకటయ్య, ప్రభాకర్ దామోదర్ రెడ్డి, పాపిరెడ్డి వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
శనివారం
10 జనవరి 2026

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ములకలచెరువు, మేజర్ న్యూస్: నేడు ములకలచెరువు మండలంలో 33/11 కెవి విద్యుత్ నిర్వహణ పనుల కారణంగా ఉదయం 9:00 గంటల నుండి 12:00 గంటల మధ్య విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. కావున ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా ఏఈ శేష కుమార్ తెలిపారు.

## టిడిపి మదనపల్లె పట్టణ అధ్యక్షుడిగా నాదెండ్ల అరుణ్ తేజ (చింటు)

### - శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు,కార్యకర్తలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా యువ నాయకులు నాదెండ్ల అరుణ్ తేజ (చింటూ) నియమితులయ్యారు.ఈ మేరకు శుక్రవారం సాయంత్రం అరుణ్ తేజను మదనపల్లి పట్టణ టిడిపి అధ్యక్షులుగా నియమిస్తూ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు.చింటూ గత పదేళ్లగా మదనపల్లి పట్టణంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అలుపెరుగని కృషి చేశారు.గత వైసిపి ప్రభుత్వంలో పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేలా ముందుకు వచ్చారు.ఇతనిపై గత ప్రభుత్వంలో అనేక అక్రమ కేసులు బనా అయినా భయపడకుండా పార్టీ కోసం నిరంతరం కృషి చేశారు.తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ప్రధాన అనుచరుడిగా కొనసాగుతూ పార్టీ కార్యకర్తల సంక్షమం,అభివృద్ధి కోసం తీవ్రంగా పనిచేశారు.ఇతని సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం అతి చిన్న వయసులోనే జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణ అధ్యక్షులుగా నియమిస్తూ టిడిపి జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు అందజేశారు.తన నియామక పట్ల కృషి చేసిన ప్రతి ఒక్కరికి అరుణ్ తేజ కృతజ్ఞతలు తెలిపారు.మదనపల్లి పట్టణంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాల అందేలా చూస్తానని తెలిపారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటానని చింటూ తెలియజేశారు.ఇతని నియామకంపై తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పారశాల అకస్మిక తనిఖీ చేసిన డిఇఓ..



ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం అకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా 100 రోజుల ప్రణాళిక అమలును పరిశీలించారు.10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ సంక్రాంతి సెలవులలో కూడా రోజు వారి ప్రణాళిక ప్రకారం ఆయా సబ్జక్ట్స్ ను చదవాలని, రాబోవు పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. రైసింగ్ స్టార్స్ పై ప్రతేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.ఇందులో భాగంగా తరగతి గదుల పరిశీలన, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధన, మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, భద్రత, మరియు ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను పర్యవేక్షంచారు.ఈ తనిఖీలలో విద్యా ప్రమాణాలుమెరుగుపరచడం,సమస్యలను గుర్తించి పరిష్కరించడం,మరియు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించడం ముఖ్య ఉద్దేశాలు అడిగి తెలుసుకున్నారు.డిఇఓ వెంట మండల విద్యాశాఖ అధికారులు వెంకటరమణ, శంకరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.కృష్ణారెడ్డి ఐఈఆర్టి కోఆర్డినేటర్ జనార్దన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రైతుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని అమలు చేయాలి

### పీలేరు మండలాన్ని ఆకస్మిక సందర్శన చేసిన పీఎండిడికేవై నోడల్ అధికారి బాలమురుగన్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఐఏఎస్



కేవి పల్లి మేజర్‌న్యూస్ : రైతుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని అమలు చేయాలని పిఎండిడికేవై నోడల్ అధికారి బాలమురుగం ఐఏఎస్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.... ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా నోడల్ అధికారిగా కేంద్ర ప్రభుత్వం చే నియమింపబడ్డ బాలమురుగన్ ఐఏఎస్ తో కలిసి పీలేరు మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పీలేరు మండలం గడరేవుపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతులు మరియు ఎఫ్.పి.ఓ లతో జిల్లా కలెక్టర్ మరియు నోడల్ అధికారి పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నోడల్ అధికారి బాల మురుగన్ కు అన్నమయ్య జిల్లాలో అమలవుతున్న ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజనపై పలు అంశాలను వివరించారు. జిల్లాలో మామిడికాయలకు కవర్లను సబ్సిడీతో రైతులకు అందించి వాటిని మామిడి పంటకు ఏర్పాటు చేయించడం ద్వారా పంట ఉత్పత్తి మరియు పంట నాణ్యత ఏ విధంగా పెరిగిందో వివరించారు. అనంతరం ఈశ్వరయ్య అనే రైతు తన వ్యవసాయ భూమిలో పండిస్తున్న మామిడి మిరప మరియు వేరుశనగ పంటలను నోడల్ అధికారికి మరియు జిల్లా కలెక్టర్కు చూపించి తాను ఏ విధంగా మల్టీ క్రాపింగ్ చేస్తున్నాడో వివరించారు. పంటల యొక్కసాగు, ఖర్చు మరియు ఆదాయం గురించి నోడల్ అధికారికి మరియు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం మరో రైతు కృష్ణయ్య సాగు చేసిన డ్రాగన్ ఫ్రూట్ మరియు అందులో అంతర పంటగా సాగు చేసిన డేట్ పామ్ తోట ను పరిశీలించారు. పంట సాగు మరియు ఆదాయం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి రైతులతో మరియు ఎస్పీఓ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడగగా.... పీలేరులో తమకు మార్కెట్ యార్డును ఏర్పాటు చేయవలసిందిగా రైతులు కోరారు. ప్రస్తుతం గుర్రంకొండ లేదా మదనపల్లి మార్కెట్ యార్డులకు పోవాలంటే దూరాభారం అవుతుందని పీలేరులో మార్కెట్ యార్డు ఉంటే తమకు అనుకూలంగా ఉంటుందని రైతుల వివరించారు మామిడి పంటకు సూక్ష్మ పోషకాలు అందించగలిగితే పంట బాగా వస్తుందని వారు కోరారు. రైతులు పీఎం డిడి కేవై పథకం కింద మామిడి పంటకి ఫ్రూట్ కవర్లు కావాలని, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజషన్ (ఖీూ) లకి 75 శాతం రాయితీ తో కలెక్షన్ సెంటర్స్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరగా నోడల్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ వాటికి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి బాలమురుగన్ మాట్లాడుతూ... ప్రధానమంత్రి ఘనధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని రైతులకు ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా అమలు చేయాలని సూచించారు. పంటలకు ఇచ్చే బీమా, టమాట ప్రాసెసింగ్, తదితర అంశాలపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ ఉద్యానవన మరియు సూక్ష్మ నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమానికి సంబంధించి అన్నమయ్య జిల్లా వ్యవసాయ ఉద్యానవన మరియు సూక్ష్మ నీటిపారుదల శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలతో నివేదికను సమర్పించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ, జిల్లా ఉద్యాన అధికారిని సుభాషిణి, జిల్లా సూష్మ నీటి అధికారిని లక్ష్మ ప్రసన్న, జిల్లా పశు వైద్య అధికారి గుణశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం




సిద్ధవటం మేజర్‌న్యూస్ : మండలంలోని భాకరాపేట ఎన్టీఆర్ ప్లే గ్రౌండ్లో మండల ఎస్సై మహమ్మద్ రఫీ 37వ జాతీయ మహోత్సవాల కార్యక్రమం నిర్వహించి రహదారులపై ప్రమాదం అరికట్టేందుకు అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ రఫీ శుక్రవారం మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ ఆదేశాలతో డి.ఎస్.పి సూచనల మేరకు రహదారులపై ప్రమాదాలు అరికట్టేందుకు అవగాహన నిర్వహించామని ద్విచక్ర వాహదారులు ప్రమాదాలు అరికట్టేందుకు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని నేషనల్ హైవే రోడ్డుపై ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు సింగల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు టిడిపి మాజీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి స్థానిక పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## డాక్టర్ సుధాకర్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి ఆదుకున్నందుకు పాదాభివందనం

### ఎస్సీ సెల్ పీలేరు మండల అధ్యక్షులు కప్పరం చంద్రయ్య



పీలేరు మెజర్‌న్యూస్: డాక్టర్ సుధాకర్ గారి కుటుంబాన్ని ఆదుకున్న ముఖ్యమంత్రి గారికి పాదాభి వందనాలు గత వై సి పి ప్రభుత్వం లో కరోనా సమయం లో ఒక బాధ్యత కలిగిన పౌరుని గా డాక్టర్ సుధాకర్ గారు ఒక దళిత డాక్టర్ ను మాస్క్ అడిగినందుకు నడి రోడ్ పై చిత్ర హింసలకు గురిచేసి అతని మరణానికి కారణమయియింది ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఒక దళిత కుటుంబం పట్ల బాధ్యత గా కోటి రూపాయలు సుధాకర్ కుమారుని కి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం ఇచ్చిన ఘనత ముఖ్య మంత్రి గారికి నారా లోకేష్ బాబు గారికి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ దళితులు తరపున పాదాబిళవందనం అని కప్పరం చంద్రయ్య ఎం ఏ బి ఎడ్ పీలేరు మండల అధ్యక్షులు కప్పరం చంద్రయ్య అన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం పై దృష్టి పెట్టండి.. ఏపీఎం గంగాధర్




తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె మండల కేంద్రంలోని శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ రఘునాథ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మహిళా సంఘాలకు అవగాహన సదస్సు నిర్వహించారు. నేటి పర్యావరణం కాలుష్య నివారణకు భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయమే రైతులకు ప్రగతి సోపానాలుగా నిలుస్తాయని ఎపిఎం గంగాధర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏవో థమస్ రాజా ప్రతి ఒక్కరికి ప్రకృతి వ్యవసాయ పంటల ఆహారమే ఆరోగ్యకరమన్నారు. రఘునాథ్ ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత, నీరు, పర్యావరణ పరిరక్షణ, వనరుల ఉపయోగం,ఆరోగ్యకరమైన ఆహారం పై సుదీర్ఘ సలహాలు,సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయంలో ద్రవ,ఘన, బీజామృతాలు, పంచ గవ్య, దశ పత్రి అర్క, సేంద్రీయ ఎరువు, పచ్చ రొట్టి ఎరువులు,అచ్ఛాదన,వాఫాసాల ద్వారా తయారయ్యే ప్రకృతి సిద్ధ ఎరువులు,తయారీపై విశదీకరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం లో క్రిమిసంహారకాలు నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నస్త్రం,దళపతిఅర్క, గోమూత్రం లతో కషాయాలు తయారుచేసి ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పాల డైరీ ఏపిఎం సుజాత, పోర్డు సంస్థ ప్రతినిధి రమణ,ఎన్ఎఫ్ఏ సునీత, ఎఫ్ఎంటి రాజు, ఎన్ఎఫ్ఎఫ్ రుక్మిణి,ఐసిర్పిలు నిజాముద్దీన్, రెడ్డప్ప, శారద, సిద్ధమల్లు,సుజాత,సునీత, పద్మజ,సుకన్య,అర్షియాభాను, బయ్యమ్మ, సిసిలు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మ, సంఘ మిత్రలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా గాయత్రి దేవి విగ్రహానికి పంచామృతాభిషేకం



పెద్ద తిప్ప సముద్రం. మేజర్ న్యూస్: మండల కేంద్రం పిటియంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత వీరు పాక్షశ్వర స్వామి ఆలయంలో శివాలయం నిర్వాకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో గాయత్రీ దేవి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.శివాలయంలో శుక్రవారం గాయత్రి దేవి విగ్రహానికి పంచామృతాభిషేకం. గాయత్రి హెూమం పూర్ణోహుతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో భక్తుల సమక్షంలోవేద పండితుల చేత వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఆలయ సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఏర్పాటు చేశారు.

## కోడి పందెం ఆడుతున్న పదిమంది అరెస్ట్

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ కొండా రెడ్డికి రాబడిన సమాచారం మేరకు తన తోటి సిబ్బందితో కలసి గురువారం సాయంత్రం మండల పరిధిలోని రామేశ్వరం గ్రామానికి తూర్పు వైపున గల కంపచెట్ల వద్ద కోడి పందెం ఆడుతున్న 10 మంది జూదగాళ్లను పట్టుకొని (ఇంకా కొంతమంది పారిపోయినారు) వారి వద్ద నుండి 1,290/- రూపాయల నగదు మరియు మూడు కోడి పుంజులను, నాలుగు ద్విచక్ర వాహనాలను మరియు ఒక గూడ్స్ లగేజ్ ఆటోను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సంస్కృతి సమ్మేళనంగా సంక్రాంతి ప్రీ సెలబ్రేషన్స్

### కందుల ఓబులరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఉత్సాహభరిత వేడుకలు



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: స్థానిక సి.కె. దిన్నె మండల పరిధిలోని కందుల ఓబులరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి ప్రీ-సెలబ్రేషన్స్‌ను సంప్రదాయం-సంస్కృతి సమ్మేళనంగా అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగ వాతావరణాన్ని కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొంగలి తయారీ, ముగ్గుల పోటీలు, గాలిపటాల ఎగరడం, భోగిమంటలు, సంప్రదాయ నృత్యాలు, కోలాటం, ఉట్టి కొట్టడం వంటి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో అపూర్వమైన ఉత్సాహాన్ని నింపాయి. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ ఎస్.వి. శివా రెడ్డి, కరస్పాండెంట్ ఎస్. లికిత రెడ్డి పాల్గొని ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు, ఉట్టి కొట్టడం విభాగాలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొంటూ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. సిద్ధేశ్వర రావు మాట్లాడుతూ, ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులు, సిబ్బందిని అభినందిస్తూ, విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు సంప్రదాయ వేషధారణలో పాల్గొని, సంక్రాంతి పండుగను సాంస్కృతిక ఉత్సవంగా ఆనందంగా జరుపుకున్నారు.

## రాక్ చర్చి సహకారంతో 50 మంది దివ్యాంగులకు నిత్యవసర సరుకుల పంపిణీ




**పులివెందుల, మేజర్‌న్యూస్:** అవయవలోపం కలిగిన వారే ప్రభువుకు అత్యంత ప్రీతిపాత్రులని, అన్నిఅవయవాలు సక్రమంగా ఉన్నవారికన్నా, అంగవైకల్యం కలిగినవారికే తన మొదటిప్రాధాన్యమని, జీసస్ క్రీస్తు ప్రవచించారని, దేవునియందు విశ్వాసముంచని, భయభక్తులతో జీవించని వారే నిజమైన వికలాంగులని, అట్టివారికి నరకప్రాప్తి తథ్యమని, పులివెందుల పట్టణంలో గత కొన్ని ఏళ్లుగా వివిధ రకాల పరిచర్యలుచేస్తూ, ఆప్రభువు సువార్తను అత్యున్నత ప్రమాణాలతో ప్రజల్లోకి తీసుకొని వెళుతున్న రాక్ చర్చి ఆధ్వర్యంలో అనాథలు, అభాగ్యులు, నిరుపేద వికలాంగులకు దేవుని పేరుమీద విశేష సేవాకార్యక్రమాలు చేపడుతున్నామని, దేవునికి ఎంతో ఇష్టమైన బిడ్డలైన దివ్యాంగులకు సేవచేయడం, ఆదైవసేవతో సమానమని రాక్ చర్చి ఫాదర్ ఇమ్మానుయేల్ పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట నందుగల రాక్ ప్రార్థన మందిరంలో చర్చినిర్వాహకులు ఆప్రభువు నామమున, 50 మంది అవయవాలులేని దివ్యాంగులకు 50వేల రూపాయలు విలువచేసే బియ్యం, నిత్యవసరసరుకులు పంపిణీ చేయడం జరిగింది. అంతకు మునుపు చర్చి ఫాదర్ శారీరక, మానసిక వికలాంగులకు స్వస్థత చేకూరాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాక్ చర్చి ఫాదర్, సంఘపెద్దలు, ప్రభువిశ్వాసులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తే ప్రభుత్వానికి సమాధి కడతాం

### కడప కలెక్టరేట్‌లో విద్యార్థి-యువజన సంఘాల నిరసన




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని, విద్యార్థి--యువజన సంఘాల నాయకులపై పెట్టిన రౌడీషీట్లను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ఎదుట శుక్రవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దలపల్లె ప్రభాకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లింగదారి చంద్ర, వైయస్సార్ఎస్యు జిల్లా అధ్యక్షులు గురు సాయి దత్త, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, ఏఐఎస్బి రాష్ట్ర అధ్యక్షులు తగిలి రాజేంద్ర, పీఎస్‌యూ జిల్లా కార్యదర్శి గోపి మాట్లాడుతూ, ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే తామెప్పటికీ సహించబోమని హెచ్చరించారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, ఉపాధి అవకాశాలు పెంచుతామని, నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామని హామీలు ఇచ్చి గెలిచిందని, అయితే రెండేళ్లు పూర్తవుతున్నా నిరుద్యోగుల సమస్యలను పూర్తిగా విస్మరించడం సిగ్గుచేటని విమర్శించారు. నారా లోకేష్ యోగం పాదయాత్రలో ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి నేడు నిరుద్యోగులను నట్టేట ముంచారని ఆరోపించారు. అలాగే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తామని, ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తామని, జీవో నెంబర్ 77ను రద్దు చేస్తామని హామీలు ఇచ్చిన నారా లోకేష్, ప్రస్తుతం దావోస్ పర్యటనల పేరుతో కాలయాపన చేస్తూ రాష్ట్రంలోని విద్యార్థి--యువజన సమస్యలను గాలికొదిలేశారని మండిపడ్డారు. గతంలో ఆకాష్, బైజూస్ వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను దోపిడీ చేస్తుంటే ప్రశ్నించిన విద్యార్థి సంఘాల నాయకులపై అప్పట్లో పెట్టిన కేసులను ఇప్పుడు రౌడీషీట్లుగా మార్చడం పిరికిపంద చర్య అని వారు అన్నారు. తక్షణమే రౌడీషీట్లు ఎత్తివేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోగా విద్యార్థులు, యువజనులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే అసెంబ్లీని ముట్టడించేందుకు కూడా వెనకాడమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బత్తల శివతేజ, కార్యదర్శులు బత్తల అరుణ్, పీటర్, ఏఐవైఎఫ్ నాయకులు నాగరాజు, వైయస్సార్ఎస్యు నాయకులు సందీప్ రెడ్డి, గుమ్మల సాయి కుమార్ రెడ్డి, శివ రెడ్డి, అబ్దుల్ జబ్బర్ తదితరులు పాల్గొన్నారు.

## మన సంస్కృతికి ప్రతీక సంక్రాంతి పండుగ

### రైతుల కష్టం, త్యాగం గుర్తు చేయడమే సంక్రాంతి. - వైష్ణవి పాఠశాల యాజమాన్యం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. హరిదాసులు, భోగి మంటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, గాలిపటాలు గాల్లోకివదిలే కార్యక్రమాలు జరిగాయి. పాఠశాల ఛైర్మన్ రామానుజులు మాట్లాడుతూ రైతన్నల కష్టం, త్యాగం మనందరికీ గుర్తు చేయడమే సంక్రాంతి పండుగ అని అన్నారు. వారి కష్టానికి ఫలితం ఇచ్చే పంట పండుగ సంక్రాంతి అని, రైతులు సిరులు పొందాలి, సమృద్ధిగా పంటలు పండాలని కోరారు.కరస్పాండెంట్ డా. రామకృష్ణ మాట్లాడుతూ భోగి పండుగ రోజున భోగి మంటలు వెలిగించి, పాత వస్తువులను దూరం చేయడం ఆనవాయితీ అని అన్నారు. ఇది మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని, కనుమ పండుగ రోజున పశువులను పూజించడం, జల్లికట్టు ఆడడం మన సంప్రదాయం అని వివరించారు.పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ పొంగలి పండుగ మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. పొంగలి పండుగ రోజున సూర్యుడికి, మహాలక్ష్మికి, పొంగలి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ అని అన్నారు..పాఠశాల ఇంచార్జ్ కేశవ రాయుడు మాట్లాడుతూ హరిదాసులు పాడే పాటలు, గాలిపటాలు ఎక్కించడం, ముగ్గులు వేయడం మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఈ పండుగ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమాలు విద్యార్థులకు మరింత ప్రేరణనిస్తాయి అని కోరారు. ఈ సంవత్సరం శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జరిగిన సంక్రాంతి సంబరాలు కూడా ఎంతో వైభవంగా ఘనంగా జరిగాయి. విద్యార్థులు గడ్డివాములు, గుడిసెలు తయారు చేసి, అలంకరించారు. హరిదాసులు పాడే పాటలకు, గాలిపటాలు ఎక్కించడానికి, ముగ్గులు వేయడానికి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గండికోట వారోత్సవాల సందర్భంగా ర్యాలీ..!

### ఆర్డీవో చంద్రమోహన్ - కమిషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గండికోట మహోత్సవాల సందర్భంగా రెవిన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు జిల్లాపరిషత్ హై స్కూల్ నుండి నెల్లూరు రోడ్డు హెచ్‌పి పెట్రోల్ బంక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ గండికోట మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారని దానికి సంఘీభావంగా ఉత్సవాల విశిష్టతను వివరించేందుకే ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి , బద్వేల్ తహసీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు పలు ప్రభుత్వ కార్యాలయ అధికారులు విధ్యా సంస్థల అధిపతులు విద్యార్థులు, మీడియా మిత్రులు, వ్యాపారులు, స్వచ్ఛంధ సంస్థలు,మేధావులు, విద్యార్థులు. మరియు ప్రజలు హాజరయ్యారు.

## సంతకొవ్వూర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**తొండూరు మేజర్‌న్యూస్:** తొండూరు మండలం సంతకొవ్వూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం సంప్రదాయ రంగులతో కళకళలాడింది. విద్యార్థులు రంగవల్లులు (ముగ్గులు) వేసి సంక్రాంతి శోభను ప్రతిబింబించారు.బోగి పండుగను గుర్తు చేస్తూ బోగి మంటలు వెలిగించి, వాటి చుట్టూ విద్యార్థులు ఆనందంగా నృత్యాలు చేశారు. బాలికలు సంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా పాల్గొనగా, బాలురు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే వేషధారణతో ఆకట్టుకున్నారు. ఒక విద్యార్థి హరిదాసు వేషధారణలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మన సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు ప్రసాద్, భారతి పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలు విద్యార్థులకు ఆనందం, ఉత్సాహాన్ని కలిగించాయని తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రశంసించారు.

## మా భూములను మాకు ఇప్పించండి సార్



కాశి నాయన మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని ఇటుకలపాడు, కోడిగుడ్లపాడు, బాలాయపల్లి గ్రామాలలో ఆన్లైన్లో ఒకరి పేరు మీద ఉన్న 24 సర్వే నెంబర్ గల భూమిని ఇతరులు చేస్తున్నారని, దాన్ని వెంటనే నిలుపుదల చేయాలని బాధితులు, తాసిల్దారు వి. శ్రీనివాసుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై ఆయన స్పందిస్తూ వీఆర్వోలను పంపించి రిపోర్టు తయారుచేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి మీకు న్యాయం చేస్తామన్నారు.

## దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్ 30 గ్రాముల బంగారు స్వాధీనం

పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని ప్రశాంత్ నగర్ లో 2024 సంవత్సరంలో చోరీకి పాల్పడ్డ నల్ల మూతుల సురేష్ అనే వ్యక్తిని కదిరి రింగురోడ్డు సమీపంలో శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సీఐ సీతారాంరెడ్డి తెలిపారు. అతని వద్ద నుంచి 30 గ్రాములు బంగారు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇంకా ఎక్కడెక్కడ చోరీకి పాల్పడ్డారు విచారించి చోరీకి పాల్పడ్డ సురేష్ ను కోర్టుకు హాజరు పరుస్తామన్నారు

## శిల్పారామంలో ఆదివారం ముగ్గుల పోటీలు -- సాంస్కృతిక కార్యక్రమాలు




కడప రిమ్స్ మేజర్ న్యూస్ : కడప శిల్పారామంలో ఆదివారం మిస్పా మూవీస్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు శిల్పారామం పరిపాలనా అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి పొడార్ ఇంటర్నేషనల్ స్కూల్ వారి సహకారంతో ప్రథమ బహుమతిగా రూ.10,000, ద్వితీయ బహుమతిగా రూ.5,000 మరియు తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మలబార్ గోల్డ్ వారి ద్వారా 10 కన్సోలేషన్ ప్రైజులు, కాంటినెంటల్ కాఫీ వారి ద్వారా 20 కన్సోలేషన్ బహుమతులు కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలతో పాటు సాయంత్రం మిస్పా మూవీస్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్. కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం - వ్యాధులను అరికడదాం



దువ్వూరు,మేజర్ న్యూస్ : పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారానే కీటకాల ద్వారా వ్యాపించే ప్రమాదకర వ్యాధులను అరికట్టవచ్చని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య సహాయకారి జనార్ధన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం 'ఫ్రైడే-డ్రైడే' కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కానగూడూరు, కృష్ణంపల్లి గ్రామాలలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో భాగంగా ఇళ్లలో నిల్వ ఉన్న నీటిని తనిఖీ చేసి, దోమల లార్వా ఉన్న ప్రదేశాలను గుర్తించారు. వెంటనే అక్కడ 'అబేట్ల ద్రావణాన్ని పిచికారీ చేసి లార్వాలను నశింపజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ రావు మాట్లాడుతూ.. దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే వారానికి ఒకసారి ఇంటిలోని నీటి తొట్లు, కుండలు, కూలర్లు, ఫ్రిజ్ ట్రేలలోని నీటిని తొలగించి ఆరబెట్టాలని సూచించారు. ఇలా చేయడం వల్ల దోమలు గ్రుడ్డు, లార్వా దశలోనే అంతమొంది డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి అంటువ్యాధులు ప్రబలకుండా ఉంటాయని వివరించారు. స్క్రబ్ టైఫస్ పట్ల అప్రమత్తత పొదలు, పచ్చిక బయళ్లలో ఉండే 'చిగ్గర్ మైట్ల అనే సూక్ష్మ కీటకాల ద్వారా స్క్రబ్ టైఫస్ అనే ప్రమాదకర జ్వరం వస్తుందని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఇంటి చుట్టూ చెత్త నిల్వలు, పొదలు లేకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ ప్రభ, ఏ.ఎన్.ఎంలు సలోమి, రాణెమ్మ, సుగుణ, మరియు ఆశా కార్యకర్తలు శివమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



పులివెందుల మేజర్ న్యూస్: శుక్రవారం నాడు స్థానిక పులివెందులలో ఉన్న ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ అధ్యక్షతన ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా పులివెందుల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రామారావు విచ్చేశారు. అసోసియేట్ డీన్ డాక్టర్ రామారావు మాట్లాడుతూ, కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవడం, సబ్జెక్టు మీద అవగాహన పెంచుకోవడం ద్వారా ఉన్నత స్థానానికి ఎదుగుతారని తెలిపారు. ప్రస్తుత గవర్నమెంట్ లో ఉన్న ఐ.ఏ.ఎస్ కృష్ణ తేజ గురించి ఉదహరిస్తూ, విద్యార్థులు కూడా ఏదైనా పోటీ పరీక్ష గాని, గవర్నమెంట్ జాబ్ కి గాని ప్రయత్నిస్తున్నప్పుడు ఒకటి, రెండుసార్లు ఫెయిల్ అయిన కూడా మరల ప్రయత్నిస్తే తప్పక విజయం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల అసోసియేట్ డాక్టర్ ఎమ్. మాధవ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో ఫుడ్ టెక్నాలజిస్టుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫుడ్ టెక్నాలజీ డిగ్రీ కోర్స్ ఎంచుకున్న 2025 బ్యాచ్ ను అభినందించారు. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చెందిన ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో ఆధునిక ప్రయోగశాలలు, నైపుణ్యం ఉన్న అధ్యాపక బృందం ఉన్నందున ఫుడ్ టెక్నాలజీ రంగంలో సబ్జెక్టు మీద నైపుణ్యం సాధించాలని విద్యార్థులను ఉద్దేశిస్తూ ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో నైపుణ్యం అనేది కీలకమని విద్యార్థులకు చెప్పారు. ప్రతిరోజు సబ్జెక్టు మీద ఏదో ఒక కొత్త విషయం నేర్చుకోవాలనే తపన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, మొదటి సంవత్సర అడ్వైజర్లు డాక్టర్ రాజేష్, డాక్టర్ శ్రీకాంత్ కొత్తగా చేరిన మొదటి సంవత్సర విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి, విద్యార్థులను ఉద్దేశిస్తూ సభలో ప్రసంగించారు. అధ్యాపకులు శ్రీమతి అరుణ, ఇంజినీర్ నగ్మ కొత్తగా చేరిన మొదటి సంవత్సర విద్యార్థులకు సభలో మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్తగా చేరిన మొదటి సంవత్సర విద్యార్థులు ఒకరి తర్వాత ఒకళ్ళు వచ్చి స్టేజి మీద వారి వివరాలు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలలో కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, స్టూడెంట్ యాక్టివిటీ అధికారి డాక్టర్ కీర్తి రెడ్డి, శ్రీమతి అరుణ, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రాజేష్, డాక్టర్ జయమ్మ, ఇంజినీర్ నగ్మ, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, డాక్టర్ ప్రదీప్ కుమార్, కె. సుబ్బారెడ్డి, ఎన్.వి సుబ్బారెడ్డి, పీడీ. డాక్టర్ రాజశేఖర్, ఇతర కళాశాల బోధనా మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముందస్తు సంబరాలు -- సంప్రదాయానికి అద్దం పట్టిన పాఠశాల వాతావరణం



సింహాద్రిపురం మేజర్ న్యూస్:- సింహాద్రిపురం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశ్యంతో వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశేషాలు, వాటి వెనుక ఉన్న సాంస్కృతిక విలువలపై అవగాహన కల్పించారు. అలాగే రంగవల్లులు వేయడం, గాలిపటాలు ఎగరేయడం, గొబ్బెమ్మల ప్రదర్శన, కోడి పందాల రూపకల్పన, పిండివంటల ప్రదర్శన వంటి సంప్రదాయ కార్యక్రమాలను విద్యార్థులచే నిర్వహింపజేశారు. వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ప్రాంగణాన్ని పండుగ వాతావరణంతో నింపారు. బాలబాలికలు రంగురంగుల వస్త్రాల్లో ఉల్లాసంగా పాల్గొని సంబరాలకు మరింత శోభ చేకూర్చారు. ఈ ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థుల్లో సంస్కృతిపై ప్రేమను పెంపొందించడంతో పాటు, మన పండుగల ప్రాముఖ్యతను తరతరాలకు చేరవేయాలనే లక్ష్యంతో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. పాఠశాల ప్రాంగణమంతా ఆనందోత్సాహాలతో నిండిపోయి నిజమైన పండుగ వాతావరణాన్ని తలపింపజేసింది.

## పాఠశాల బస్సు డ్రైవర్లు రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

### 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం



ఖాజీపేట మేజర్ న్యూస్ : పాఠశాలల బస్సు డ్రైవర్లు విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని రహదారి భద్రతా నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఖాజీపేట సి.ఐ ఎస్. వంశీధర్ తెలిపారు. 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఖాజీపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో స్కూల్ బస్సు డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ వంశీధర్ మాట్లాడుతూ, చిన్నారుల ప్రాణాలు డ్రైవర్ల చేతుల్లోనే ఉన్నాయని, నిర్లక్ష్యం వహిస్తే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశముందని హెచ్చరించారు. రహదారిపై నిబంధనలు పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చని స్పష్టం చేశారు. స్కూల్ బస్సు డ్రైవర్లకు ముఖ్య సూచనలు: విద్యార్థులతో ప్రయాణించే ప్రతి బస్సులో తప్పనిసరిగా సహాయకులను ఏర్పాటు చేసుకోవాలి. స్కూల్ యాజమాన్యాలు అనుభవం, నైపుణ్యం కలిగిన డ్రైవర్లను మాత్రమే నియమించాలి. విద్యార్థులను ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన స్టాప్‌ల వద్ద మాత్రమే బస్సులను నిలపాలి. డ్రైవర్లు ఓవర్‌టేకింగ్ చేయకూడదు. మద్యం సేవించి లేదా సెల్‌ఫోన్ వినియోగిస్తూ వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా ఉండాలి. సీట్లకు మించిన సంఖ్యలో విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ తరలించరాదని స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యంగా డ్రైవర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సి.ఐ వంశీధర్ సూచించారు.

## డిఎస్పీ చే ఎన్జీవో డైరీ ఆవిష్కరణ




ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు తాలూకా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో డిఎస్పి భావన చేతుల మీదుగా ఎన్జీవో అధ్యక్షులు జె.రామసుబ్బయ్య , కార్యదర్శి ఈ.ప్రమీల ఎన్జీవోస్ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ ని పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తదుపరి డీఎస్పీ భావన మాట్లాడుతూ ఎన్జీవో ఆధ్వర్యంలో ఒక చైతన్యవంతమైన కార్యక్రమాన్ని కలిసి చేద్దామని కోరారు. యన్ జి ఓస్ వారు స్పందిస్తూ ఆ విషయంలో తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ సదాశివయ్య , వైస్ ప్రెసిడెంట్ నాగార్జున, వరప్రసాద్ డిఇ సి మెంబర్ నరసింహ మరియు ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్, ఎంపీడీవో



సంబేపల్లి మేజర్‌న్యూస్ : సంబేపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సంబేపల్లి మండలం తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు చేతుల మీదుగా 2026వ సంవత్సర నూతన శాఖ డైరీని క్యాలెండర్ ను శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో ఎండిఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు విద్యార్థులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త సంవత్సరంలో మరింతగా విద్యాభివృద్ధిని ముందుకు తీసుకెళ్తూ మండలానికి మంచి పేరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ, ఎస్టీయూ రాష్ట్ర నాయకులు వై రవీంద్రనాథ్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి డివిజనల్ కన్వీనర్ మురళి కుమార్, మండల అధ్యక్షులు ధనుంజయ రెడ్డి, ప్రధాన ఆర్థిక కార్యదర్శులు రాజేంద్ర, శరణమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, హరినాథ్, దామోదర్ రెడ్డి, తిరుపాల్ నాయక్, శ్రీనివాసులు రెడ్డి కరుణాకర్, సురేంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి రాజారెడ్డి, మాబుహుస్సేన్ అమర్నాథ్ రెడ్డి, భాష పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కోదండ స్వామి ఆలయానికి రూ 30వేలు ఆర్థిక సహాయం



పెద్ద తిప్ప సముద్రం.మేజర్ న్యూస్ : దాతృత్వం చాటుకున్న కోలార్ సీఎంఆర్ టమోటా మండి యజమాని హరీష్ రెడ్డి పెద్ద తిప్ప సముద్రం మండలం బూర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కోదండ రామస్వామి ఆలయానికి తన వంతు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం కోలారుకు చెందిన సీఎంఆర్ టమోటా మండి ఓనర్ హరీష్ రెడ్డి 30 వేల రూపాయలు నగదును గ్రామ సర్పంచ్ బూచ్చి గారి సుబ్బిరెడ్డి మరియు గుడి కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కోదండ రామస్వామి కమిటీ సభ్యులు హరీష్ రెడ్డిని అభినందించారు.

## మండల టిడిపి అధ్యక్షుడిగా విజయ్ కుమార్ గౌడ్ ఖరారు



రామసముద్రం,మేజర్ న్యూస్ : రామసముద్రం మండల టిడిపి అధ్యక్షుడుగా విజయ్ కుమార్ గౌడ్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపిలో నిజాయితీగా ఉండే ప్రతి నాయకునికి,కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం నుండి మండల పార్టీ అధ్యక్షుడిగా,తన భార్య రామసముద్రం పంచాయతీ సర్పంచిగా ఉంటూ కార్యకర్తలకు,నాయకులకు అండగా నిలిచినట్లు విజయ్ కుమార్ గౌడ్ తెలిపారు.తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్,రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబుకు,జిల్లా అధ్యక్షుడు సుగవాసి బాలసుబ్రమణ్యంకు,మండల టిడిపి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కాగా గత ఏడాదిగా మండల పార్టీ అధ్యక్ష ఎన్నికపై అనేక ఊహాగానాలు చెలరేగాయి.అధ్యక్ష ఎన్నికలో మండల స్థాయిలో,నియోజకవర్గం స్థాయిలో అనేక బల ప్రదర్శనలు,మీటింగులు,మండల అబ్జర్వర్లు,నియోజక వర్గం ఆబ్జర్వర్లు అధ్యక్ష ఎన్నికకు మల్లగుల్లాలు పడ్డారు.చివరకు ఐవిఆర్ఎస్ నిర్వహించారు.ఇందులోనూ విజయ్ కుమార్ గౌడ్ ముందు వరుసలో ఉన్నారు.ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం విజయ్ కుమార్ గౌడను అధ్యక్షుడుగా ఎంపిక చేసింది. విజయ్ కుమార్ గౌడ్ ఎంపికపై మండల టిడిపి నేతలు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో స్థానిక ఆదర్శ పాఠశాల మరియు శ్రీ శారద విద్యా మందిర్, ఆక్స్ఫర్డ్ పాఠశాలలో రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులతో ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా విద్యార్థులచే సంప్రదాయవస్త్రాభరణాలు,రంగవళ్లులు,భోగిమంటలు, విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి.తెలుగుదనం ఉట్టిపడేలా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపల్ పండుగ విశిష్టతపై అవగాహన కల్పించేందుకు పిల్లలకు ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో



ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి వెంకటరమణ విచ్చేశారు, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- సాంప్రదాయ వస్త్రాలలో అలరించిన సాయివిద్యానికేతన్ విద్యార్థులు**

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి**

**- విద్యార్థులు సంస్కృతి,సంప్రదాయాను అలవర్చుకోవాలని సూచన**




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం,నీరుగట్టువారిపల్లెలో గల సాయి విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ నందు ముందస్తు సంక్రాతి సంబరాలు అంబరాన్నంటాయి.శుక్రవారం నవ జీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హైస్కూల్ కరెస్పాండెంట్ మోడెం శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు.ఇందులో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి,తెలుగు సంస్కృతికి అద్దం పట్టడంతోపాటు బోగి మంటలు వేసి ముగ్గులు వేసి వివిధ రంగులతో వాటిని అలంకరించారు.అందులో గొబ్బెమ్మలు ఏర్పాటు చేశారు.పతంగులు ఎగురవేసి సంక్రాంతి ప్రత్యేకతను చాటిచెప్పారు.తెలుగు లోగిళ్ళలో అతిపెద్ద తొలి పండుగ సంక్రాతి విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు గొప్పతనాన్ని చాటి చెప్పారు.అనంతరం వివిధ రకాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎంఈఓ ప్రభాకర్,హైస్కూల్ కరస్పాండెంట్ మోడెం శ్రీనివాసరావు,నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షరాలు పద్మావతమ్మ,కోశాధికారి కృష్ణ పూజిత,ప్రధాన కార్యదర్శి గొంగడి కృష్ణమూర్తిలు జ్ఞాపికులను బహుకరించారు.అనంతరం ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగ అతిపెద్దదన్నారు.గ్రామీణ జీవనానికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి అన్నారు.ఈ పండుగను గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ అత్యంత ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.బాల్యం నుంచే విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకొని వాటిని గౌరవించి,పాటించాలన్నారు.మోడెం శ్రీనివాస రావు మాట్లాడుతూ నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో హై స్కూల్ నందు ఆహ్లాదకరమైన వాతావరణంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ వేడుకల వల్ల విద్యార్థులకు నేటి నుంచి వచ్చే పండుగ సెలవులల్లో పండుగ ప్రాధాన్యతను గుర్తించగలరన్నారు.సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు పద్మావతమ్మ,కోశాధికారి కృష్ణ పూజిత,ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తిలు మాట్లాడుతూ ప్రాశ్చత్య పోకడలతో గ్రామీణ భారతీయ సంస్కృతి కనుమరుగు కాకుండా విద్యార్థులను చైతన్య పరచాల్సిన అవసరం చాలా ఉందన్నారు.ఇందులో భాగంగానే ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించి పండుగ ప్రత్యేకతను చాటి చెప్పడం జరిగిందన్నారు. ఈ సంక్రాంతి పండుగతో గ్రామీణ వ్యవసాయం,రైతుల సంక్షమం,పశు సంపద సంరక్షణ గురించి పర్యావరణ హితంగా ఎలా ముందుకు సాగాలో చాటిచెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్.ఎం.రెడ్డెప్ప,ఉపాధ్యాయులు ప్రతాప్,హైమావతి,బాషా,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు




**కడప, మేజర్‌న్యూస్ :** కడప నగర శివారులోని స్కై ల్యాండ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంకా్రంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన మోహన్, అమరావతి మాట్లాడుతూ.. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార, వ్యవహారాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమని, సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతీయులదేనన్నారు. కరస్పాండెంట్ నరసింహులు మాట్లాడుతూ.. తమ పాఠశాల విద్యార్థులకు పర్వదినాలు వాటి యొక్క విశిష్టతను తెలియజేసేందుకు ముందస్తుగా వేడుకలను




జరుపుతున్నామన్నారు. ప్రిన్సిపల్ శివకుమార్ మాట్లాడుతూ పాశ్చత్య పోకడలతో గ్రామీణ భారతీయ సంస్కృతి కనుమరుగు కాకుండా విద్యార్థులను చైతన్యపరుస్తున్నామన్నారు. ఇన్‌ఛార్జి రాజా మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగ అతి పెద్దదన్నారు. గ్రామీణ జీవనానికి అద్దం పట్టే పండుగ సంక్రాంతి అన్నారు. అధ్యాపకుడు వాహిద్ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగతో గ్రామీణ వ్యవసాయం,రైతుల సంక్షేమం,పశు సంపద సంరక్షణ గురించి పర్యావరణ హితంగా ఎలా ముందుకు సాగాలో వివరించారు. ఈ పండుగను గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాల్లోనూ అత్యంత ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో భోగి మంట వేసి సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు

**- ముందస్తు స్వామి వివేకానంద జయంతి వేడుకలు**

దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు, ముందస్తు స్వామి వివేకానందుల వారి జయంతి వేడుకల కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరిగింది. శుక్రవారం ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా భోగిమంటలు,పొంగు పాల కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందంగా పాల్గొని కేరింతలు కొట్టారు. విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు నృత్యం చేసారు. ఇందులోనే భాగంగా స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల సమర్పించి వారి ఘనతను చికాగో ఉపన్యాసాలను ఆధ్యాత్మిక ఔన్నత్యన్ని మన సాంస్కృతిక వారసత్వాన్ని ఈ తరం పిల్లలకు ప్రతిఒక్కరు అందించవలసిన అవసరం ఉందని హెచ్ యమ్ శ్రీనివాసులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సిబ్బంది కార్యదర్శి బోగా గంగాధర్, ఇంచార్జి హెచ్ యం సంజీవరాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# వృద్ధులకు నిత్యావసరాల పంపిణీ




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని అజాద్ నగర్ లో గల బృంద వృద్ధాశ్రమంలో హైదరాబాద్ కు చెందిన కేఎం క్లేటన్ ఫౌండేషన్ మానవత్వాన్ని చాటుకుంది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు క్రైల్ మాధురి క్లేటన్ ఆధ్వర్యంలో వృద్ధులకు అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాధురి క్లేటన్ మాట్లాడుతూ.. సమాజంలో నిరాదరణకు గురవుతున్న వృద్ధులకు అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేఎం క్లేటన్ ఫౌండేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి తోడుగా ఉంటూ వారి ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు బి.ఓబులేసు, పి.మహేష్, బి.థమస్, పి.శ్రీనివాసులు, ఇస్సాక్, యస్.రవిబాబు, కే.ఆనంద్ లు వారి సేవలను ఆశ్రమ నిర్వాహకులు మరియు వృద్ధులు అభినందించారు. తమను గుర్తుంచుకొని సహాయం చేసినందుకు వృద్ధులు కేఎం క్లేటన్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత కావాలి

### మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా స్కూలు ఉపాధ్యాయులు చొరవ చూపాలని 10వ తరగతి పరీక్షల కోసం నియమించిన మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి తెలియజేశారు . అందులో భాగంగానే శుక్రవారం కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో సందర్శించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు అర్థమయ్యేలా ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చొరవ చూపాలని తెలియజేశారు. కడప జిల్లాలో దువ్వూరు మండలం మొదటి స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు విద్యార్థులు కష్టపడి చదివి మండలం పేరు నిలబెట్టాలని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శి సత్యవాణి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ క్యాలెండర్ను స్థానిక ఎన్జీవో సభా భవనంలో శుక్రవారం ఆవిష్కరించినఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ అనేది 76 సంవత్సరాలు చరిత్ర కలిగిన సంస్థ అని, ఉద్యోగుల యొక్క అనేక సమస్యలు మీద పోరాటాలు చేసి ఎన్నో సమస్యలు పరిష్కరించడం జరిగింది అని తెలిపారు.భవిష్యత్తు లో వారి హక్కుల కోసం నిరంతరం పోరాడటం జరుగుతుంది అని తెలిపారు. ఈ విధంగా బద్వేల్ తాలూకా ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ వారు ప్రత్యేక క్యాలెండర్ రూపొందించడం చాలా మంచి పరిణామం అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ బద్వేల్ తాలూకా అధ్యక్షుడు టి.నరసింహా రెడ్డి,ప్రధాన కార్యదర్శి, వి.శివరామి రెడ్డి ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సార్ఐటీలో అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి. భావన, గౌరవ అతిథిగా రూరల్ సి.ఐ నాగభూషణ్ హాజరయ్యారు. మొదటగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వేంకటేశ్వర రెడ్డి స్వాగత ఉపన్యాసం గావించారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ పూర్వం నుంచి మనం కష్టపడి జీవించే వారిమని, కష్టాన్ని మరిచిపోవడానికి పండుగల పేరుతో అందరూ, ముఖ్యంగా ఈ సంక్రాంతి పండుగను మూడు రోజుల పాటు నిర్వహించుకోవడం ద్వారా మన సంస్కృతిని గుర్తు చేసుకోవడం అని అన్నారు. వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రాంగణము విద్యార్థులచే సంక్రాంతికి అనుగుణంగా వాతావరణము కల్పించడం చాలా సంతోషము అన్నారు. కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ మనమందరము కలిసి ఈ సంక్రాంతి సంబరాలు చేసుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు. ముఖ్యఅతిథి భావన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతులకు గౌరవం కలిగించేది మరియు కుటుంబానికి ఆనందము, సమాజానికి శాంతి అని అన్నారు. గౌరవ అతిథి సిఐ నాగభూషణ్ మాట్లాడుతూ ఈ వాతావరణం నిజంగా ముందే సంక్రాంతి వచ్చిందన్న భావన కలిగించిందని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి గ్రామీణ వాతావరణాన్ని సృష్టించి ఈ కార్యక్రమము జరుపుకోవడం అభినందించదగ్గ విషయమని, విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి విలువలను కూడా అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం బీఈడీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బాలిరెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ గంగావతి మాట్లాడుతూ ఎస్ ఆర్ ఐ టి కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవడానికి కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు, విద్యార్థులు చేసిన కృషి అభినందనీయం అన్నారు. చివరగా డిప్లమో వైస్ ప్రిన్సిపల్ డా. చిన్న సురేష్ బాబు వందన సమర్పణ గావించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో భోగిమంటలు, హరిదాసుల కీర్తనలు, గ్రామీణ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ముఖ్యంగా విద్యార్థులు నిర్మించిన గుడిసెలు, రంగవల్లులు తిలకించి, వివిధ కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్వోడీలు, అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ స్థానిక తెలుగు గంగా కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ స్కూల్ నందు శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నూతన వస్త్రాలతో ఎంతో ముచ్చటగా ముస్తాబయ్యారు. పాఠశాల ప్రాంగణమంతా మామిడి తోరణాలతో, రంగురంగుల పూలతో, ముత్యాల ముగ్గులతో, గాలిపటాలతో, హరిదాసు కీర్తనలతో మార్మోగింది. విద్యార్థిని విద్యార్థులు వివిధ జానపద గేయాలకు నృత్యాలు చేయడం అందర్నీ ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ గారు మాట్లాడుతూ సంక్రాంతి మూడు రోజుల పండుగని సూర్యుడు ధను రాశిలో నుండి మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రాంతి అంటారని, రైతులు కొత్త ధాన్యాన్ని ఇంటికి తెచ్చే శుభముహూర్తం అని తెలియజేశారు. అనంతరం చిన్నారులకు తల పైన భోగి పండ్లు వేసి ఆశీర్వదించారు. పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గులపోటీలు మరియు గాలిపటాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎ జి యం శ్రీనివాసులు , ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ అకాడమిక్ డీన్ నరసింహ, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామిరెడ్డి,పావని, రాజేశ్వరి, భారతి, ఏ ఒ, శ్రీనివాసులు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ పేరుకు జీఎస్టీ 2.0తో సాధ్యమైంది

### గుంటూరు సి జీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ కమిషనర్ ఆనంద కుమార్






**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** గుడ్ అండ్ సింపుల్ ట్యాక్స్ పేరుకు జీఎస్టీ 2.0తో సాధ్యమైందని గుంటూరు సి జీఎస్టీ ఆడిట్ కమిషనరేట్ కమిషనర్ ఆనంద కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బుశెట్టి కళ్యాణ మండపంలో ట్రేడ్, ఛార్టర్డ్ అకౌంటెంట్స్, అడిటర్స్ అండ్ ట్యాక్స్ ప్రాక్టీసనర్స్, ప్రొద్దుటూరు ఆదాయ, జీఎస్టీ పన్ను శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0 సంస్కరణలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 2017 జూలై 1 న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎక్సైజ్ ట్యాక్స్, సర్వీస్ ట్యాక్స్, వ్యాట్, సెన్ వాట్ క్రెడిట్ వంటి పలు రకాల పరోక్ష పన్నుల స్థానంలో గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ) ని ప్రవేశపెట్టి, దీనికి మంచి మరియు సులభ (గుడ్ అండ్ సింపుల్) ట్యాక్స్ గా పేర్కొన్నారని వివరించారు. అదే విధంగా జీఎస్టీ రావడం వలన పన్ను పై పన్ను చెల్లించే విధానానికి స్వస్తి పలికారని తెలిపారు. మొదట నాలుగు పన్ను స్లాబ్‌లు 5%, 12%, 18%, 28% స్థానంలో రెండు శ్లాబులను తొలగించి 12 శాతం, 28 సాతం శ్లాబులను పూర్తిగా రద్దు చేసి కేవలం 5, 18 శాతం స్లాబ్ లే అందుబాటులోకి తెచ్చిందని, ఇక లగ్జరీ వస్తువులు, పొగాకు ఉత్పత్తులకు మాత్రం 40 శాతం స్పెషల్ రేటు వర్తిస్తుందని వివరించారు. దీనివలన పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనకరమని, నిత్యావసర వస్తువులు దాదాపుగా 5 శాతం లోకి చేరాయని, 2025 ఆగష్టు 15న ప్రధాని దీనిపైన ప్రకటన చేసి గత దీపావళి కానుకగా అందిస్తామని తెలిపి, దసరా నుండే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అమలు చేసినట్లు గుర్తు చేశారు. కాగా జీఎస్టీ 2.0 సంస్కరణల వలన జీఎస్టీ రాబడి తగ్గుతుందని భావించారని, కానీ జీఎస్టీ అధికారులు, అకౌంటెంట్స్, అడిటర్స్, ట్యాక్స్ ప్రాక్టీసనర్స్ సమిష్టి కృషితో జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు 65లక్షల నుండి 1.43 కోట్ల మందికి పెరిగాయని, దీనికి తోడు పన్ను ఆదాయం పెరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కడప ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ వైస్ ప్రెసిడెంట్ సాధు గోపాలకృష్ణ, ఆల్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రొద్దుటూరు ఉపాధ్యక్షులు సి.వి. సురేష్, పట్టణ ప్రముఖ ఆడిటర్ వరదరాజులు, జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలయ్య పల్లె గ్రామ రెవెన్యూ సమస్యల పైన దృష్టి సారించండి...

**మాజీ సర్పంచ్ డి. కృష్ణారెడ్డి.**



కాశి నాయన మేజర్ న్యూస్ : కాశినాయన మండలంలోని , బాలాయపల్లి గ్రామపంచాయతీలో జరిగే చిన్న, చిన్న, రెవిన్యూ సమస్యల పైన ప్రత్యేక దృష్టిని సారించి ఎప్పటికప్పుడు ప్రజలకు మేలు చేసే దిశగా ఉండాలని బాలాయపల్లె మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి విచ్చేసిన ఆయన గ్రామ రైతుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యూనిఫైడ్ సర్వేను వ్యవసాయ అధికారి మరియు సిబ్బంది చేస్తున్నారన్నారు. అలాగే గ్రామాలలో సిసి రోడ్లు, ప్రజలకు ఉపయోగపడే త్రాగునీరు, విద్యుత్తు, చేలకు ఆయకట్టు రోడ్లు మరియు స్మశానం లో చెట్లు, వివిధ రకాలైన పనులు ప్రభుత్వ అధికారులు అందరూ కలసి సమన్వయంతో చేయాలన్నారు. ముఖ్యంగా అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతుకు అన్నెన్లో రైతు భరోసా పడేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ఆర్ ఐ అమర్నాద్ రెడ్డి స్పందిస్తూ తాసిల్దారు తెలిపే విషయం ప్రకారం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు.

## భారతదేశ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి వేడుకలు



ఖాజీపేట మేజర్ న్యూస్ : భారతదేశ తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు, స్త్రీవాద విద్యావేత్తగా పేరుగాంచిన శ్రీమతి షేక్ ఫాతిమా గారి 195వ జయంతిని ఖాజీపేటలో ఘనంగా నిర్వహించారు. ఖాజీపేట బస్టాండ్ కేంద్రంగా ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. చరిత్ర మరుగున పడిపోయి, జాతి మరిచిపోయిన గొప్ప విద్యావేత్తగా షేక్ ఫాతిమా గారి సేవలను గుర్తు చేసుకుంటూ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మహిళల విద్య కోసం, సమాజ సంస్కరణ కోసం షేక్ ఫాతిమా గారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చరిత్రకారుడు షేక్ ఇంతియాజుద్దీన్, విలేఖరి సుబ్బయ్య, దళిత నాయకుడు చంద్ర, పాస్టర్ రెడ్డయ్య, టైలర్ ముహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మన శంకరవరప్రసాద్ ప్రీ రిలీజ్ షోలో విష్ణువర్ధన్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: మెగాస్టార్ చిరంజీవి హీరో గా నటిస్తున్న మన శంకరవరప్రసాద్ సినిమా ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్టరి వెంకటేష్ కీలకపాత్రలో నటించిన ఈ సినిమా అనిల్ రావిపూడి డైరెక్ట్ చేశారు. రిలీజ్ కానున్న నేపథ్యంలో హైదరాబాద్ లోని శిల్పాకళా వేదికలో సినిమా ప్రీ రిలీజ్ ఈవేంట్ నిర్వహించారు. ఈవేంట్ వేదికల్లో స్థానిక పంచాయతీ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రీ ఈవేంట్ రిలీజ్ షో ని ఆయన తిలకించారు. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనా క్రియేట్ అయ్యాయి

# సెల్ ఫోన్ డ్రైవింగ్ వద్దు - మద్యంతో డ్రైవింగ్ ప్రమాదం

**రోడ్డు నియమాలు పాటిస్తేనే ప్రాణభద్రత - జాతీయ రహదారిపై రోడ్డు భద్రత అవగాహన - పోలీసులు**

వల్లూరు మేజర్ న్యూస్ : జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా కడప జిల్లా ఎస్పీ సెల్వ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు వల్లూరు మండల పరిధిలోని జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ దస్తగిరి పాల్గొని ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా కమలాపురం సిఐ దస్తగిరి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం ప్రాణాలకు ప్రమాదకరమని తెలిపారు, అలాగే వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడటం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, అటువంటి అలవాట్లను పూర్తిగా మానుకోవాలని సూచించారు, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమే కాకుండా, తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతుందని హెచ్చరించారు, వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు, వేగ నియంత్రణ పాటించడం, సీటుబెల్ట్ ధరించడం, లైసెన్స్, వాహన పత్రాలు వెంట ఉంచుకోవడం ఎంతో ముఖ్యమని వివరించారు, రహదారిపై నిబంధనలు పాటించడం వల్లే ప్రమాదాలు తగ్గి, కుటుంబాలు సురక్షితంగా ఉంటాయని తెలిపారు, అనంతరం ఎస్సై శివ నాగిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది





ఒక్క పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు, పోలీసులు ప్రజలను శిక్షించడానికి కాదని, రక్షించడానికి పనిచేస్తున్నారని అన్నారు, రోడ్డు ప్రమాదాలను నివారించడమే ఈ అవగాహన కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని, ప్రజలు సహకరిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు, ఈ అవగాహన కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొని వాహనదారులకు నేరుగా సూచనలు అందించగా, ప్రయాణికులు, స్థానిక ప్రజలు ఆసక్తిగా విని రోడ్డు భద్రత నియమాలు విన్నరు, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంచేందుకు పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు కొనియాడారు..

## రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా కడప వన్ టౌన్ పోలీసులు రైల్వే స్టేషన్ లో శుక్రవారం రాత్రి విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించారు.జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య ఆధ్వర్యంలో పోలీస్, స్పెషల్ పార్టీ సిబ్బంది రైల్వే స్టేషన్ లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల రాకపోకలపై నిఘా ఉంచడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులను విచారించి అత్యాధునిక ప్యాపిలాన్ (వేలిముద్రల పరికరం) ద్వారా వేలిముద్రలు సేకరించి పరిశీలించారు. అనుమానిత వ్యక్తుల సామాన్లు, బ్యాగ్‌లను పరిశీలించారు. రైల్వే పార్శిల్ సెంటర్ లో తనిఖీలు నిర్వహించారు.సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో రద్దీని దృష్టిలో ఉంచుకుని దొంగతనాలు, బ్యాగ్ లిఫ్టింగ్ తదితర నేరాలకు పాల్పడే వారిని గుర్తించేందుకు, గంజాయి, తదితర నిషేధిత పదార్థాలు అక్రమ రవాణా చేసే వారిపై నిఘా ఉంచేందుకు కార్యక్రమం చేపట్టడం జరిగిందని కడప వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ప్రయాణికులతో మాట్లాడి భద్రతాపరమైన సూచనలు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలిపారు.

## నేడు విద్యుత్ అంతరాయం...!

**ఏఈ. మేరీ షర్మిల రాణి..**

బద్వేల్ మేజర్ న్యూస్ బద్వేల్ మండల శ విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడమేమనగా రెండో శనివారం కావున విద్యుత్ సరఫరాలో 33/11కేవి సబ్ స్టేషన్ లు అయినటువంటి బద్వేల్, గుంతపల్లి, కొత్తచెరువు, వెంకట శెట్టిపల్లి మరియు ఆర్టీవో ఎస్ ఎస్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయము ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఉంటుంది అని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/వి.కుళ్లాయప్ప మరియు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ఖ.మేరి షర్మిల రాణి తెలియచేసారు.



## 2018 డిఎస్సీ తెలుగు ఉపాధ్యాయులకు న్యాయం చేయండి - బిటీ ఏ





కడప మేజర్ న్యూస్ : 2018 డీఎస్సీ తెలుగు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు జ్యోతి రామచంద్ర బాబు డీఈఓ కి వినత పత్రం సమర్పించారు. ఈరోజు కడప జిల్లా డీఈఓ షంషుద్దీన్ గారిని కలిసి బీటీఏ క్యాలెండర్ను డైరీ ని ఆవిష్కరించిన సందర్భంగా వారు డిఈఓ కి 2018 డిఎస్సీ తెలుగు ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు. 2018 డిఎస్సీ తెలుగు ఉపాధ్యాయులకు 2021లో కొందరికి 2019లో కొందరికి పోస్టింగ్స్ ఇవ్వగా 2021 లో పోస్టింగ్ పొందిన తెలుగు ఉపాధ్యాయులు రెండు సంవత్సరాల సర్వీసును రెండు సంవత్సరాల జీతాన్ని కోల్పోయిన విషయాన్ని వారు గుర్తు చేశారు. వారికి న్యాయం చేయడానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని వారు ఈ సందర్భంగా డిఈఓ కి విన్నవించారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని మీకు ఏ సమస్య ఉన్నా వెంటనే నేరుగా తనను సంప్రదించాలని ఈ సందర్భంగా డీఈవో బీటీఏ నేతలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పల్లం రామచంద్ర కడప జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి కొండయ్య, కడప జిల్లా ఉపాధ్యక్షుడు పెంచలయ్య బీటీఏ నాయకులు మదన్మోహన్ నాయక్, నారాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



కలసపాడు మేజర్ న్యూస్:కలసపాడు మండలంలోని పుల్లారెడ్డి పల్లె గ్రామంలో మనభూమి మన హక్కు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మధురవాణి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఈ సందర్భంగా తెదేపా నాయకుడు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి, తెల్లపాడు లో బిజె వేముల రోసి రెడ్డి చేతులమీదుగా రైతులకు పట్టాదారు పాసుబుక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వీఆర్వో, వేణు యాదవ్, వెంకటసుబ్బమ్మ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పల్లె నిద్రతో ప్రజలకు మరింత చేరువైన పోలీసులు

మురారి చింతల గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో ఎస్సై జగదీశ్వర్ రెడ్డి



లింగాల మేజర్‌న్యూస్: వై.ఎస్.ఆర్ కడప జిల్లా ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మురారి చింతల గ్రామంలో గురువారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగాల ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించి, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కొంతమంది సైబర్ నేరగాళ్లు వాట్సాప్ కాల్స్ ద్వారా డిజిటల్ అరెస్ట్ పేరుతో బెదిరింపులకు పాల్పడుతూ, మాదక ద్రవ్యాల కేసులు, ఆధార్ దుర్వినియోగం, పిల్లలపై డ్రగ్స్ కేసులు నమోదయ్యాయంటూ భయపెట్టి డబ్బులు దోచుకుంటున్నారని ఆయన ఆ గ్రామ ప్రజలకు వివరించారు. సీబీఐ, ఈడీ, సీఐడీ లేదా కోర్టు అధికారులమని పరిచయం చేసుకుని నమ్మబలికే ఇలాంటి మోసగాళ్ల మాటలను ప్రజలు నమ్మవద్దని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ఇలాంటి అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే డయల్ 112 లేదా 1930కు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే, పిల్లలను మంచి చదువులు చదివించి, ఉత్తమ మార్గంలో నడిపించి ఉన్నత స్థాయికి చేర్చేలా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుకునే సమయంలో మద్యం, డ్రగ్స్, గంజాయి వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా పర్యవేక్షణ అవసరమన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ఆ గ్రామ ప్రజలకు సూచించారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

చిన్న చౌక్ ఎస్ఐ రాజరాజేశ్వర్ రెడ్డి



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: 37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం లో భాగంగా చిన్న చౌకు ఎస్.ఐ రాజరాజేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు ఎస్సై సూచనలు తెలియజేశారు. సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని, కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల మనో వేదన లాంటి దుస్థితి ఏర్పడుతుందని వారికి తెలియజేశారు. అందరూ తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు కృషి చేయాలని చిన్న చౌకు ఎస్.ఐ రాజరాజేశ్వర రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**గోపవరం తాసిల్దార్ త్రిభువన్ రెడ్డి సూర్య క్యాలెండర్ అందజేస్తు సంక్రాంతి శు భాకాంక్షలు తెలుపుతున్న గోపవరం సూర్యా రిపోర్టర్ తిరువీధి ప్రసాద్**




## నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పరుపుల దిండ్లు పంపిణీ

శ్రీ దయానంద స్వామి ఆశ్రమంలో సేవా కార్యక్రమం



కమలాపురం, మేజర్‌న్యూస్ : పట్టణ పరిధిలోని అప్పాయపల్లెలో ఉన్న శ్రీ దయానంద స్వామి ఆశ్రమంలో నివసిస్తున్న నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పరుపులు, దిండ్లు, బెడ్ షీట్లు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం ప్రొద్దుటూరు వాసి, ప్రస్తుతం సూరత్‌లో నివాసం ఉంటున్న శివపురం వెంకటేశ్వర్లు – మంజుశ్రీ దంపతుల కుమారుడు తరుణ్ కుమార్ సౌజన్యంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 60 పరుపులు, 60 దిండ్లు, 60 బెడ్ షీట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గండ్లూరు శ్రీధర శర్మ, కమలాపురం డిగ్రీ, జూనియర్ కళాశాలల కరస్పాండెంట్లు, కసెట్టి హైస్కూల్ ఉపాధ్యాయులు, ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ ఉద్యోగుల వర్గం సభ్యులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ దయానంద స్వామి ఆశ్రమం చక్కటి క్రమశిక్షణతో, వేదకాలం నాటి ఋషి ఆశ్రమాలను తలపించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతోందని ప్రశంసించారు. యోగాసనాలు, ధ్యానం, భగవద్గీత పారాయణం వంటి సనాతన భారతీయ సంస్కృతి విలువలను విద్యార్థుల్లో పెంపొందించడం అభినందనీయమని తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు అల్లే రాజారెడ్డి సేవలు మార్గదర్శనీయమని కొనియాడారు. అలాగే నిరుపేద విద్యార్థుల అవసరాలను గుర్తించి సుమారు రూ.50 వేల వ్యయంతో పరుపులు, దిండ్లు, బెడ్ షీట్లు ఉచితంగా అందజేసిన తరుణ్ కుమార్ కుటుంబ సభ్యుల ఔదార్యానికి వక్తలు కృతజ్ఞతలు తెలిపారు, వారికి సిరిపురి వరాల వేల్పు వానవాంబ ఆశీస్సులు సదా ఉండాలని ఆకాంక్షించారు, విద్యార్థులు చక్కగా విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీధర శర్మ, సీవీ రాజగోపాల్ రెడ్డి, రాఘవ దొంతు, మురళీకృష్ణ, శ్రీవాణి, భార్గవతో పాటు ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు..

## మూలపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ.వీ.చంద్రశేఖర ఆచారి

కాశినాయన, మేజర్‌న్యూస్: కాశినాయన మండలం మూలపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజు ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాశినాయన మండలం డిప్యూటీ తహసిల్దార్ రవి శంకర్ సార్, జూనియర్ అసిస్టెంట్ వైష్ణవి గారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని చెప్పడం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా రంగవల్లులు మరియు భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను చాటుకున్నారు రైతుల వేషధారణతో పాఠశాలలో పిల్లలు అలరించడం జరిగింది. అనంతరం రంగవల్లులు వేసిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ.వి .చంద్రశేఖర ఆచారి బహుమతు లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు రాలు బి. కళావతి ,పాఠశాల వైస్ చైర్మన్ సుబ్బమ్మ, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ శిరీష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వివేకానందుడే స్ఫూర్తి




కాశినాయన మేజర్‌న్యూస్ : విద్యార్థులకు స్వామి వివేకానందుడి జీవితం ఆయన సందేశాలు స్ఫూర్తిదాయకమని వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నర్సాపురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వివేకానందుని బోధనలపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు దామిరెడ్డి పోలిరెడ్డి లు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం, అభ్యుదయం పొందడానికి స్వామీజీ బోధనలు ఉపయోగపడతాయన్నారు. శక్తివంతమైన ఆయన బోధనల ద్వారా ఆత్మవిశ్వాసం, అనంతమైన శక్తిని పెంపొందించుకొని జీవితంలో వైఫల్యాలు, నిందలు, నిరాశ నిస్పృహలను అధిగమించడానికి ఉపకరిస్తాయని పేర్కొన్నారు. నైతిక జీవితాన్ని గడపడానికి వివేకానందుని బోధనలు అనుసరించాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో సార్థకతను, శాంతిని పొందడానికి సేవా భావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం 70 మంది విద్యార్థులకు స్వామి వివేకానంద జీవితం సందేశం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి. సుబ్బారెడ్డి, వి. రమణారెడ్డి, వి. రాజా కుమారి, ఎ.వి.రమణ, యం. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మాతృత్వ సురక్షత అభియాన్ కార్యక్రమం



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలస పాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పీఎం ఎస్ఎంఎ ప్రధాన మంత్రి మాతృత్వ సురక్షత మాతృత్వ అభియాన్ కార్య క్రమం లో 17 మందికి గర్భవతులకు హిమోగ్లోబిన్, బిపి షుగర్, హెచ్ఐవి యూరిన్ టెస్ట్ , అల్ట్రా సౌండ్ స్కానింగ్ తదితర పరీక్షలు చేసి వారికి తగిన మందు అందజేసి మంచి పోషకాహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని గర్భవతి గ 12 వారల లోపు నమోదు చేయగానే మా ఆరోగ్య కార్య కర్త టీ.డి టీకా వేస్తారని ఎం సి పి కార్డు ఇచ్చి 180 ఐరన్ మాత్ర లు ఇస్తారని వారు తెలిపారు. అసాధారణ( హై రిస్క్) గర్భ వతులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అపుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, ప్రభుత్వ ఆసుపత్రి కి కాన్పు కు 108 ఉపయోగించు కోవాలి, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయితే ప్రధాన మంత్రి మాతృ వందన యోజన మొదటి కాన్పుకు 5 వేలు, రెండో కాన్పుకు ఆడపిల్ల పుడితే 6 వేలు ప్రభుత్వం నగదుగా ఇస్తారని తిరిగి ఇంటికి 102 వాహనం లో ఉచితంగా పంపిస్తారని బిడ్డ లకు అన్ని టీకాలు ఇస్తారని వైద్యాధికారి డా. శైలజ తెలిపారు. ఈ కార్య క్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకట సుబ్బమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ స్వాతి, ఎమ్ ఎల్ హెచ్ పి శ్రీవాణి, ఏఎన్ఎంజ్యోతి ఆశ లు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత




చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్: చింతకొమ్మదిన్నె మండలం కొప్పర్తి గ్రామం ఓబులంపల్లి చెందిన పి. ప్రియాంక చింతకొమ్మదిన్నె ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్‌లో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద జీవిత బీమా ఖాతా కలిగి ఉన్నారు. ఇటీవల అనారోగ్య కారణాలతో ఆమె మృతి చెందారు.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ చింతకొమ్మదిన్నె శాఖ మేనేజర్ అనిల్ కుమార్, మృతురాలి భర్త పి. సాంబశివారెడ్డికి రూ.2 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి బ్యాంకు ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన వంటి పథకాలలో చేరి సామాజిక, ఆర్థిక భద్రత పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్య సి.ఎఫ్.ఎల్ కౌన్సిలర్ ఓబులేసు, నాగసుబ్బయ్యతో పాటు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు